



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 1 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ శుక్రవారం 6 సెప్టెంబర్ 2024 పేజీలు : 12 వెల : 2/-


## వ్యవసాయంలో మోదీ ప్రభుత్వం కొత్త ఒరవడి..!!



న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం.. తాను అనుసరిస్తోన్న వ్యవసాయ విధానాలతో తరచూ వార్తల్లో నిలుస్తోంది. 2020లో మూడు వ్యవసాయ చట్టాలను ప్రవేశపెట్టడం ద్వారా మిగతా 2లో..

## రేవంత్ దూకుడుకు.. హైడ్రా మరింత స్పీడప్!



హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ : మంచి తలిస్తే దైవం ఎప్పుడూ అండగా నిలుస్తుందని అంటుంటారు. బహుషా.. ఇప్పుడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విషయం లోనూ అదే జరుగుతున్నట్లుగా అనిపిస్తోంది. ఆయన ఏ పనికి సంకల్పించినా.. ఏదో ఒక రూపంలో మాత్రం కలిసివస్తూనే మిగతా 2లో..

## లక్షల మంది భారతీయులే టార్గెట్!



వాషింగ్టన్ : ఈ ఏడాది నవంబర్‌లో అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రిపబ్లికన్ పార్టీ తరపున మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, డెమోక్రటిక్ పార్టీ తరపున ఆ దేశ ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ రంగంలోకి దిగుతున్నారు. ఇప్పటికే ఈ మిగతా 2లో..



## వరద సమస్యలకు శాశ్వత పరిష్కారం

# చూపిస్తాం

- ముంపు ప్రాంతాల్లో విద్యుత్ బిల్లుల చెల్లింపులు, బకాయిల వసూలు ఒక నెల వాయిదా
- వరద నష్టంపై రేపు సాయంత్రానికి కేంద్ర ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక పంపిస్తాం
- వరద ప్రభావిత ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను త్వరితగతిన చేపట్టాలని ఆదేశాలు
- యుద్ధప్రాతిపదికన విద్యుత్ ను పునరుద్ధరించాం
- మూడు రోజుల్లో నిత్యావసరాల కిట్లు పంపిణీ పూర్తి చేస్తాం
- రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : ముంపు ప్రాంతాల్లో విద్యుత్ బిల్లుల చెల్లింపులు, బకాయిల వసూలు ఒక నెల వాయిదా వేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. గురువారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ లో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రానికి కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వచ్చారని, వరదలపై విశ్లేషణ చేశారన్నారు. వరద నష్టంపై తక్షణ సాయంగా కేంద్రానికి రేపు సాయంత్రం ప్రాథమిక నివేదిక పంపిస్తామన్నారు. అనంతరం సమగ్ర నివేదిక పంపిస్తామని మిగతా 2లో..

ఎప్పటికీ వైసీపీ అధికారంలోకి

## రాకూడదు !



విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్ : జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ టీడీపీ కూటమి పదికాలాలు ఏపీలో అధికారంలో ఉండాలని కోరుకుంటున్నారు. ఆయన కూటమిలో కీలక భాగస్వామి కాబట్టి అలాగే అనుకోవాలి. అయితే ఎప్పటికీ ఏపీలో వైసీపీ అధికారంలోకి రాదా అదేనా పవన్ అభిప్రాయం అంటే ఆ విధంగానే ఆయన ఆలోచనలు మాటలు ఉన్నాయని అంటు న్నారు. వరదల గురించి చెరువులు ఏరుల వద్ద అక్రమణ నిర్మాణాల గురించి మీడియాతో మాట్లాడుతూ మిగతా 2లో..



## తీవ్రంగా నష్టపోయాం

- పెద్దమనసుతో సాయం అందించి ఆదుకోండి
- చరిత్రలో కనీవినీ ఎరుగని వరద వచ్చింది
- అప్రమత్తతతో ప్రాణ నష్టాన్ని నివారించ గలిగాం
- కేంద్రమంత్రి చౌహాన్ కు మంత్రి నారా లోకేష్ విన్నపం

అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో కృష్ణానదికి వరద రావడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కృష్ణానది వరద నష్టం వివరాలను మంత్రి లోకేష్ కేంద్ర మంత్రికి నివేదిస్తూ మిగతా 2లో..

## వైసీపీలో వారికే కీలక పదవులు



అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : ఎన్నికల్లో ఘోర ఓటమి చెంది మూడు నెలలు ఇట్టే గడచిపోయాయి. జగన్ పార్టీ వారితో చెబుతున్నట్లుగా అయిదేళ్ళు ఇట్టే గడచిపోతాయో లేదో తెలియదు కానీ వైసీపీ ఇనాక్టివ్ గా ఉంటూ మాత్రం మూడు నెలలు గడచిపోయాయి. దాంతో జగన్ కూడా ఇక టైం వేస్ట్ చేయదలచుకోలేదు. ఏపీలో టీడీపీ కూటమి బలంగా ఉంది. దాంతో ఆయన వరుసగా పార్టీ పదవులు భర్తీ చేస్తున్నారు. అలాగే జిల్లాల అధ్యక్షుల నియామకాలు చేపడుతున్నారు. ఈ విషయంలో ఆయన అన్ని మిగతా 2లో..




బాబును ఖాళీ చేసి

## పంపించు పవన్ !

అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి వైసీపీ నుంచి ఒక గట్టి సవాల్ ఎదురైంది. ఏపీలో వరదలు వచ్చిన నేపథ్యంలో చెరువులు వాగులు వంకలు కట్టి ఆక్రమణలు చేయడం వల్లనే ఇదంతా వచ్చింది అని అంతా అంటున్న నేపథ్యం ఉంది. ఏపీలో కూడా హైడ్రా లాంటి బలమైన వ్యవస్థ ఒకటి రావాలని పవన్ కూడా కోరుకుంటున్న నేపథ్యం ఉంది. అంతే కాదు బుడమేరు పొంగి పొరలినందుకు కారణాలు చెబుతూ అక్కడ ఆక్రమణల మీద కూడా పవన్ చాలా గట్టిగానే మాట్లాడారు. దాంతో ఆయనకు వైసీపీ నుంచి ఇపుడు ప్రశ్నలు వస్తున్నాయి. చెరువులు నదుల వద్ద ఆక్రమణలు అంటున్న పవన్‌కి ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు కరకట్ట ఇల్లు ఎక్కడ ఉందో తెలుసా అని మాజీ మంత్రి వైసీపీ సీనియర్ నేత అంబటి రాంబాబు ప్రశ్నించారు, బఫర్ జోన్ లో బాబు కరకట్ట ఇల్లు ఉందని పవన్ కి గుర్తు చేసిన అంబటి రాంబాబు ముందు దానికి కూల్చి చంద్ర బాబుని అక్కడ నుంచి ఖాళీ చేసి పంపించ గలరా పవన్ అని అంబటి సరైన సవాల్ నే చేశారు. బుడమేరు మిగతా 2లో..

పిఠాపురంలో

## వర్మ వర్సెస్ జనసేన ?



పిఠాపురం, విశ్వంవాయిస్ న్యూస్ : పిఠాపురం అంటేనే ఇపుడు గుర్తుకు వచ్చేది పవన్ కళ్యాణ్. పిఠాపురం ఎమ్మెల్యే గారి తాలూకా అని జనసేన పార్టీ నేతలు తమ వాహనాలకు స్టిక్కర్లు అంటించుకుని రాష్ట్రమంతా తిరుగుతున్నారు. పవన్ ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉన్నా వారికి పిఠాపురం ఎమ్మెల్యేగానే ఎక్కువ అభిమానం. పిఠాపురం అంటే పవన్. ఈ విషయంలో రెండో మాటకు తావు లేదు అన్నట్లుగా ఉన్నారు. మరి బయట జనసైనికులే అలా ఉంటే పిఠాపురంలో జనసైనికులు ఎంత తీవ్రంగా పట్టించుకుంటారో వేరేగా మిగతా 2లో..



**రాజమహేంద్రి మహిళ జూనియర్, డిగ్రీ ,పీ.జీ.కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం వేడుక**

4



ముంపు ప్రాంతాల సహాయక కార్యక్రమాల్లో

## కాశి నవీన్ కుమార్

విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్ : విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని 62వ డివిజన్ ప్రాంతంలోని వరద బాధితుల సహాయక కార్యక్రమాల్లో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, తూర్పుగోదావరి జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి మజ్జి రాంబాబు, రాజమండ్రి 50వ డివిజన్ ఇంచార్జ్ మురుకుర్తి రవి యాదవ్ పాల్గొన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు బాధిత కుటుంబాలను పరామర్శించి భోజనం మరియు వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు. గత మూడు రోజులుగా నీట మునిగిన ప్రాంతంలో మిగతా 2లో..

వరదబాధితులకు అన్నపానీయాలు

## మెరుగైన వైద్య సేవలు

**బాధితులకు ప్రభుత్వం తరపున రాజానగరం శాసనసభ్యులు బత్తుల భరోసా**



కోరుకొండ, విశ్వంవాయిస్ న్యూస్ : విజయవాడలో వరద బాధితులకు నాలుగోవ రోజు అన్న పానీయాలతో పాటు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ తెలిపారు. గురువారం విజయవాడలోని మైత్రినగర్, జయప్రకాష్ నగర్, క్రీస్తు రాజపురం తదితర ప్రాంతాల్లో వరద బాధితులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు మిగతా 2లో..

## తొలి రోజు బౌలర్లదే హవా..!




- ఆశించని స్థాయిలో సత్తా చాటని స్టార్ ఆటగాళ్లు
- ఇండియా డీ 164 ఆలౌట్.. అక్షర్ పటేల్ మెరుపు ఇన్నింగ్స్
- ఆరు సిక్సులు, ఆరు బౌండరీలో 86 పరుగులు చేసిన అక్షర్
- ఆటముగిసే సమయానికి ఇండియా సీ 91/4.. దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్

దులీప్ ట్రోఫి క్రికెట్ టోర్నమెంట్‌లోని తొలి మ్యాచ్‌లో తొలి రోజు బౌలర్లదే హవా నడిచింది. కొందరు స్టార్ ఆటగాళ్లు రెండంకెల స్కోర్ దాటలేకపోయారు. భారత జట్టు క్రీడాకారుడు అక్షర్ మిగతా 2లో..

## అవార్డు గ్రహీతలకు సన్మానాలు



అమలాపురం రూరల్, విశ్వంవాయిస్ న్యూస్ : అమలాపురం రూరల్ మండలం వన్నెచింతలపూడి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ఉత్తమ అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ సేవా మిగతా 2లో..

(మొదటిపేజీ తరువాయి)

## వ్యవసాయంలో మోదీ ప్రభుత్వం కొత్త ఒరవడి..!!

వివాదాలను ఎదుర్కొంది. ప్రత్యేకించి- పంజాబ్, హర్యానాల్లో పెద్దఎత్తున నిరసనలు వ్యక్తం అయ్యాయి. కేంద్ర ప్రభుత్వాన్ని రైతు వ్యతిరేకిగా చిత్రీకరించడానికి ప్రయత్నాలు జరిగాయి అప్పట్లో. వ్యవసాయ రంగాన్ని పణంగా పెట్టి కార్పొరేట్ ప్రయోజనాలకు కేంద్రం పూనుకుంటోందంటూ విమర్శించారు. రైతుల జీవితాలు, వారికి మరింత మెరుగైన జీవనోపాధిని కల్పించే లక్ష్యంతో ఏడు ప్రధాన పథకాలను ఇటీవలే ఆమోదించింది కేంద్రం. దీన్ని బట్టి చూస్తే కేంద్ర ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకోవడం అర్థరహితమని, రైతు వ్యతిరేకి అనే ముద్ర వేయడంలో అసంబద్ధమని విశ్లేషకులు అంచనా వేస్తోన్నారు. రైతుల పట్ల కేంద్రం ఎంత శ్రద్ధ చూపుతోందో కొత్తగా ఆమోదించిన ఏడు పథకాలను బట్టి అర్థం చేసుకోవచ్చు. వ్యవసాయ చట్టాల వివాదం అనేది ఓ తప్పుడు సమాచారం లేదా కేంద్రంపై అపవాదును మోపడానికేననేది సుస్పష్టమౌతోంది. వ్యవసాయ రంగాన్ని సరళీకృతం చేయడానికి రూపొందించిన మూడు వ్యవసాయ చట్టాలు- రైతుల సాధికారత సాధించే దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మక చర్యలుగా మొదట్లో చిత్రీకరించారు. రైతులు తమ ఉత్పత్తులను ఏపీఎంసీ మార్కెట్ల వెలుపల విక్రయించడానికి అనుమతించడం, కాంట్రాక్ట్ వ్యవసాయాన్ని ప్రారంభించడం, అవసరమైన వస్తువులపై స్టాక్ హోల్డింగ్ పరిమితులను తొలగించడం వంటివి అమలు చేయాలని ఈ చట్టాల ప్రధాన ఉద్దేశం. వ్యవసాయ రంగంలో అమలు చేయదలిచిన ఈ సంస్కరణలు రైతులు, ఉత్పత్తులకు మరింత అధికంగా మార్కెటింగ్ సౌకర్యాన్ని కల్పించడం, ధరల సౌలభ్యాన్ని అందించడానికి ఉద్దేశించినవే. అయినప్పటికీ- తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. కనీస మద్దతు ధర వ్యవస్థను ప్రాథమికంగా చట్టాలు నిర్వీర్యం చేస్తాయనే భయం, కార్పొరేట్ సంస్థల దోపిడీకి రైతులు గురవుతారనే ఆందోళనలు నెలకొన్నాయి. ఆ తరువాత సంభవించిన రైతుల నిరసనలు అత్యంత తీవ్రమైనవి. సుదీర్ఘ కాలం పాటు సాగినవి. వ్యవసాయ రంగం ఎదుర్కొంటోన్న ఆందోళనలతో ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదంటూ చిత్రీకరించడానికి ప్రయత్నించడం.. మీడియా అత్యుత్సాహానికి దారి తీసిందనే ఆరోపణలు అప్పట్లో వినిపించాయి. బీజేపీని రైతు వ్యతిరేకిగా పేర్కొంటూ వారిలో నెలకొన్న అసంతృప్తికి మరింత ఆజ్యం పోశాయి విపక్ష పార్టీలు. అన్ని రకాలుగా పెరుగుతున్న ఒత్తిడికి కేంద్ర ప్రభుత్వం స్పందించింది.

## రేవంత్ దూకుడుకు.. హైడ్రా మరింత స్పీడప్!

ఉంది. ప్రతిపక్షాలు ఓ వైపు విమర్శల దాడి చేస్తున్నా.. చివరకు కాలం కూడా రేవంత్‌కు అండగా నిలుస్తోందని చెప్పొచ్చు. అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లో వరుసగా దూకుడు నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు సాగుతున్నారు రేవంత్. హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాల్లోని చెరువులను, కుంటలను కాపాడేందుకు ఆయన మరో కీలక వ్యవస్థకు రూపకల్పన చేశారు. అక్రమ కట్టడాల కూల్చివేయడమే లక్ష్యంగా హైడ్రాకు పురుడు పోశారు. దానికి సీనియర్ ఐపీఎస్‌ను కమిషనర్‌గా నియమించారు. చెరువులను ఆక్రమించి.. ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమంగా వెలిసిన కట్టడాలను కూల్చడమే ఈ హైడ్రా ప్రధాన ఉద్దేశం. హైడ్రాకు రూపుకల్పన చేయడమే తరువాయి.. ఆ తరువాతి రోజు నుంచే తన కార్యకలాపాలను ప్రారంభించింది. అక్రమ కట్టడాలను కూల్చివేస్తూ వస్తోంది. మన పార్టీ, వేరే పార్టీ అని తేడా లేకుండా.. పేద, పెద్ద అనే భేదాలు లేకుండా.. అందరి భరతం పడుతోంది. అయితే.. దీనిపై బీఆర్ఎస్, బీజేపీ నేతలు విమర్శలు చేస్తూ వచ్చారు. హైదరాబాద్‌ను మరో బుల్డోజర్ నగరంగా మారుస్తున్నారంటూ కేటీఆర్ ఏకంగా కాంగ్రెస్ హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లారు. కానీ.. హైకమాండ్ నుంచి కూడా రేవంత్‌కే సపోర్టు లభించింది. కట్ చేస్తే.. రాష్ట్రంలో ఏటా విపత్తుకు కారణం నీటి వ్యవస్థలను కొల్లగొట్టడమే అనేది రేవంత్ రెడ్డి అభిప్రాయం. అందుకే.. చెరువులను కాపాడుకోవాలని, కుంటలను సంరక్షించాలని ఆయన సంకల్పించారు.

## లక్షల మంది భారతీయులే టార్గెట్!

ఇద్దరు అభ్యర్థులు హోరాహోరీగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో అటు రిపబ్లికన్ పార్టీ, ఇటు డెమోక్రటిక్ పార్టీ అమెరికాలో వివిధ రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున ఉన్న భారతీయ అమెరికన్లపై కన్నేశాయి. వీరి ఓట్లను దక్కించుకోవడమే లక్ష్యంగా భారీ ఎత్తున ప్రచారాన్ని చేపట్టాయి. ఈ నేపథ్యంలో రాబోయే అధ్యక్ష ఎన్నికలలో భారతీయ%-అమెరికన్ల ఓటింగ్ శాతాన్ని పెంచడానికి ఇప్పటికే 'ఫౌండేషన్ ఫర్ ఇండియా అండ్ ఇండియన్ డయాస్పోరా స్టడీస్ (ఎఫ్ఐఐడీ) 'ఇండో-అమెరికన్ ఓట్స్ మేటర్' ప్రచారాన్ని ప్రారంభించింది.

## శాశ్వత పరిష్కారం చూపిస్తాం

పేర్కొన్నారు. వరదల వల్ల భవిష్యత్ లో ఎలాంటి సమస్యలు రాకుండా శాశ్వత పరిష్కారం చూపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. 15 లక్షల క్యూసెక్కుల నీరు డిశ్చార్జ్ చేయడానికి వీలుగా ప్రకాశం బ్యారేజీని బలోపేతం చేస్తున్నామన్నారు. వరద పరిస్థితి నుంచి సాధారణ పరిస్థితికి తీసుకువచ్చేందుకు తాము ప్రయత్నిస్తుంటే ఈ విపత్కర పరిస్థితుల్లో కొందరు అనవసర రాజకీయాలు చేస్తూ లబ్ధి పొందాలనుకోవడం సరికాదన్నారు. వరదల వల్ల కలిగిన నష్టానికి గత ప్రభుత్వమే కారణమన్నారు. గతంలో తాను బుడమేరు కాల్వ అభివృద్ధికి సంబంధించి గండ్లు పూడ్చాలని రూ.57 కోట్ల నిధులు విడుదల చేస్తే గత ప్రభుత్వం ఆ అంశాన్ని పక్కకు పెట్టిందన్నారు. గత ప్రభుత్వం ఆనాడు గండ్లు పూడ్చి ఉంటే ప్రస్తుతం ఇబ్బంది ఉండేది కాదన్నారు. విజయవాడలోని భవానీపురం వద్ద రోడ్డుపైకి నీరు రావడాన్ని ఎవరూ ఊహించలేదన్నారు. గత ప్రభుత్వ తప్పిదాల కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. గత ప్రభుత్వ తప్పిదాల వల్ల లక్షలాది మంది ప్రజలు మానసిక క్షోభను అనుభవిస్తున్నారన్నారు. బుడమేరు గండ్లు పూడ్చేందుకు ఆర్మీని రప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా పారిశుద్ధ్యం, వైద్య, ఆరోగ్యంపై దృష్టిసారించిందన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను త్వరితగతిన చేపట్టాలని అధికారులను ఆదేశించానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాల నుండి అగ్నిమాపక యంత్రాలను తీసుకువచ్చి త్వరితగతిన శుభ్రం చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. అవసరమైతే ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తామన్నారు. వీలైనంత త్వరగా పారిశుద్ధ్య ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. బ్లీచింగ్ చేస్తామన్నారు. 206 నీళ్ల ట్యాంకుల ద్వారా 513 ట్రిప్పులు త్రాగునీరు పంపిణీ చేశామన్నారు. 5000 ఇళ్లను శుభ్రం చేశామన్నారు. అవసరమైతే క్లీన్ చేసే యంత్రాలను మరో 300 -400 కొని ఇళ్లను శుభ్రం చేసే బాధ్యతను తీసుకుంటామన్నారు. నీళ్ల కుళాయిలను సైతం పునరుద్ధరించామన్నారు. మరో రెండు రోజులు ఎవరూ కుళాయిల ద్వారా వచ్చే నీటితో వంటలు గానీ, త్రాగడం చేయవద్దని సూచించారు. స్నానాలు, ఇళ్లు శుభ్రం చేసుకునేందుకు మాత్రమే వినియోగించాలని తెలిపారు. పంపులు మరమ్మతులు చేశాక నీటిని వినియోగించాలని కోరారు. దోమలను నియంత్రించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడతామన్నారు. మరిన్ని మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి ఇంటికీ మెడికల్ కిట్ లు అందిస్తామన్నారు. ప్రస్తుత పరిస్థితిలో ప్రజలు ఏం చేయాలి ? ఏం చేయకూడదు అన్న అంశాలపై అవగాహన కల్పించేలా 5 లక్షల కరపత్రాలు రూపొందించి పంపిణీ చేశామన్నారు. వరద నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో మినహా చాలా ప్రాంతాల్లో యుద్ధప్రాతిపదికన విద్యుత్ ను పునరుద్ధరించామన్నారు. 21 సెల్ ఫోన్ టవర్ల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.. విద్యుత్ పునరుద్ధరణకు సిద్ధంగా ఉన్నాం కానీ కొన్ని చోట్ల నీరు తగ్గితేనే సరఫరా సాధ్యమవుతుందన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రికి భోజనం అందించామని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో రెండు చాపర్లు పనిచేశాయన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పించామన్నారు. కూరగాయలన్నీ కేవలం రూ.2, రూ.5, రూ. 10కే అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే బాధిత కుటుంబాలకు 25 కేజీల బియ్యం, లీటర్ వంటనూనె, లీటర్ కందిపప్పు అందిస్తున్నామన్న విషయం గుర్తుచేశారు. బాధితుల అవసరాలు తీర్చేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నామన్నారు. ఇవాళ వరద ప్రాంతాల ప్రజలతో మూడు అంశాలపై అభిప్రాయ సేకరణ చేశామన్నారు. శానిటేషన్ విషయంలో 72 శాతం, సబ్ మెర్జెన్ పై 73 శాతం, మెడికల్ క్యాంపులపై 72 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మీడియాకు వివరించారు. ఎప్పటికప్పుడు సమాచారం అందించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కోరారు.

## రాకూడదు !

పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీలో ప్రభుత్వాలు మారినా కూడా వరదలు మళ్లీ రాకూడదని, రేపు ఎవరు అధికారంలోకి వచ్చినా పటిష్టమైన చర్యలు ఇప్పటి నుంచే తీసుకుంటేనే బాగుంటుంది అని పవన్ అన్నారు. అంతలోనే ఆయన నాలిక కరచుకుని రేపు ఎవరో రావడం ఏమిటి మరో పది ఇరవై ఏళ్ళు అయినా కూటమే అధికారంలో ఉంటుంది అని సర్దుకున్నారు. దాంతో అక్కడే ఉన్న వారు అంతా దీని మీదనే చర్చించుకున్నారు. 2029లో వైసీపీ ఏపీలో మరోసారి అధికారంలోకి రావాలని చూస్తోంది. ఆ దిశగానే ఆ పార్టీ నేతలు ఆశలు పెట్టుకున్నారు అయితే పవన్ మాత్రం ఇప్పటి నుంచి రెండు దశాబ్దాలు అంటే 2044 వరకూ ఏపీలో సీఎం సీటు ఖాళీ లేదు అన్నట్లుగానే మాట్లాడుతున్నారు. బుడమేరు అక్రమణల మీద కఠినంగా వ్యవహరిస్తామని పవన్ అంటూ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో సైతం వైరల్ అవుతున్నాయి. ఆక్రమణల మీద కఠినంగా ఉండాల్సిందే అని పవన్ అంటున్నారు. లేకపోతే మరో ప్రభుత్వం వచ్చినా అంటూ ఆయన మరో ప్రభుత్వం వచ్చే సమస్యే లేదని అనడం పట్ల సోషల్ మీడియాలో చర్చ సాగుతోంది. మరి పవన్ వ్యాఖ్యలతో వైసీపీకి నిరాశ అయితే కలగవచ్చు. కానీ కూటమి ఎప్పటికీ అధికారంలో ఉండాలని పవన్ అనడం కూడా చిత్రమే. ఆ వెంటనే మనిషి ఆశావాది కదా అని పవన్ మరో మాట కూడా అన్నారు. అంటే అలా కూటమి ప్రభుత్వమే ఎప్పటికీ అధికారంలో ఉండాలని పవన్ కోరుకుంటున్నారు అని అంటున్నారు.

## తీవ్రంగా నష్టపోయాం

తీవ్రంగా నష్టపోయిన తమ ప్రజలు తిరిగి సాధారణ స్థితికి చేరుకునేందుకు పెద్దమనసుతో సాయం అందించాలని కోరారు. వరద సమయంలో ముఖ్యమంత్రి అప్రమత్తతతో వ్యవహరించి ప్రాణనష్టాన్ని నివారించ గలిగారని తెలిపారు. వరద ముంపుతో నష్టపోయిన ప్రాంతాలను పరిశీలించేందుకు గన్నవరం ఎయిర్ పోర్టుకు చేరుకున్న కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు మంత్రి నారా లోకేష్ గురువారం మధ్యాహ్నం స్వాగతం పలికారు. తర్వాత ఏరియల్ సర్వే ద్వారా బుడమేరు, క్యాచ్‌మెంట్ ఏరియాలను కేంద్ర మంత్రి పరిశీలించారు. అక్కడ నుంచి వరద ప్రభావిత ప్రాంతాలైన జక్కంపూడి మిల్క్ ఫ్యాక్టరీ, కండ్రిక, అజిత్‌సింగ్ నగర్ లను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని మంత్రి లోకేష్ కేంద్ర మంత్రికి వివరించారు. ఏరియల్ సర్వే అనంతరం ముఖ్యమంత్రి నివాసంలోని హెలీప్యాడ్ వద్ద లాండ్ అయి, అక్కడ నుంచి రోడ్డు మార్గంలో వరద వల్ల దెబ్బతిన్న ప్రకాశం బ్యారేజీ గేట్లను పరిశీలించారు. గేట్ల మరమ్మత్తుల పనుల వివరాలను లోకేష్ కేంద్ర మంత్రికి తెలియజేసారు. తర్వాత జక్కంపూడి మిల్క్ ఫ్యాక్టరీ, కండ్రిక, అజిత్ సింగ్ నగర్, అంబాపురం, విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాలను కేంద్ర మంత్రి చౌహాన్, మంత్రి లోకేష్ తో కలిసి ఎన్డీఆర్ఎఫ్ బోటుపై తిరుగుతూ పరిశీలించారు. భారీవరద కారణంగా బుడమేరుకు పడిన గండ్లు పూడ్చేందుకు రేయింబవళ్ళు శ్రమిస్తున్నామని లోకేష్ చెప్పారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి చౌహాన్ స్పందిస్తూ... వరద కారణంగా జరిగిన నష్టాన్ని త్వరితగతిన భర్తీ చేసేందుకు సాయం అందిస్తామని చెప్పారు. వరద బాధిత ప్రజలను సాదారణ స్థితికి తెచ్చేందుకు తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర మంత్రి చౌహాన్ పర్యటనలో లోకేష్ తో పాటు మరో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీ పురంధరేశ్వరి, ఎమ్మెల్యే సుజనా చౌదరి పాల్గొన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల పర్యటన అనంతరం విజయవాడ కలెక్టరేట్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్ కు చేరుకుని ముఖ్యమంత్రి చంద్రబాబును కలుసుకున్నారు. దెబ్బతిన్న ప్రాంతాలపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ లో వరద నష్టం వివరాలను కేంద్ర మంత్రి చౌహాన్ కు ముఖ్యమంత్రి వివరించారు.

## పంపించు పవన్ !

పరీవాహక ప్రాంతాలు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టారని పవన్ అనడం కాదు వాటిని కూల్చే ముందు చంద్రబాబుతోనే దానిని ప్రారంభించాలని డిమాంద్ చేసారు. చంద్రబాబు నివాసం బఫర్ జోన్ లో ఉంది అన్న విషయం అయినా పవన్ కి తెలుసా అని ప్రశ్నించారు. పవన్ కి చిత్తశుద్ధి ఉంటే ముందు బాబు నివాసమే కూల్చి శభాష్ అనిపించుకోవాలని అంబటి అన్నారు. మాటలతో కాదు చేతలకు పవన్ దిగాలని కూడా సూచించారు. నిజానికి చంద్రబాబు నివాసం వరద నీటిలో మునగడం తో పవన్ కి వరదలు గుర్తుకు వచ్చాయని అంబటి సెటైర్లు వేశారు. పవన్ ఉప ముఖ్యమంత్రిగా కాకుండా సీఎం గా వ్యవహరించాలని చూస్తున్నారు అని కూడా అంబటి అనడం విశేషం. బెజవాడ వరదలు బాబు పుణ్యమే అని అంబటి అన్నారు. చంద్రబాబు అసమర్థ నిర్వాకం కూడా ఈ వరదలతో బయటపడింది అని అన్నారు వరదలు వచ్చిన వెంటనే పవన్ కళ్యాణ్ ఎందుకు స్పందించలేదో చెప్పాలని కూడా అంబటి డిమాండ్ చేశారు. వైసీపీ అధినేత జగన్ విజయవాడ వచ్చాక కానీ పవన్ లో చలనం రాలేదు అని కూడా అన్నారు. ఇక చంద్రబాబు వరదలు వస్తే ఎలా వ్యవహరించాలో కూడా తెలియదు అని అందుకే ఇంతటి భారీ నష్టం జరిగింది అని అన్నారు. బాబు చేతకానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి వైసీపీ మీద బురద జల్లుతున్నారని అంబటి ఆరోపించారు. వైఎస్ జగన్ వల్ల వరదలు వచ్చాయని బాబు చెప్పడమేంటని అంబటి ఫైర్ అయ్యారు. చంద్రబాబు ఎంతసేపూ వైసీపీ మీదకే ప్రతీ విషయాన్ని నెట్టేస్తున్నారని అంబటి మండిపడ్డారు.

## వర్మ వర్సెస్ జనసేన ?

ఆలోచించాల్సినది లేదు. పిఠాపురంలో జనసేన నేతలు మొత్తం తమ సత్తా చూపిస్తున్నారు. అన్నింటా తమ హవా సాగాలని కోరుకుంటున్నారు. అయితే 2014లోనే అక్కడ ఎమ్మెల్యేగా ఇండిపెండెంట్ గా నెగ్గి మంచి బలం బలగం ఉన్న టీడీపీ నేత వర్మ వర్గం చూస్తూ ఊరుకుంటుందా. దాంతోనే రచ్చ రంజుగా సాగుతోంది అని అంటున్నారు. పిఠాపురంలో వర్మ ఇపుడు అధికారంలో పార్టీ ఉండటంతో తన చొరవ చూపిస్తున్నారు. ఆయనకు నియోజకవర్గం సమస్యలు అన్నీ అవగాహన ఉంది. దాంతో ఆయన అధికారులతో కలసి పనులు చేయిస్తున్నారు. అలా వర్మ తన హవాను చాటుకుంటున్నారు. ఇది జనసైనికులకు గిట్టడం లేదు అని అంటున్నారు. వారు అయితే వర్మ కాదు ఎమ్మెల్యే జనసేనది ఈ సీటు అని అధికారులతో అనడమే కాదు జనసేన మాట వినాలని గట్టిగా కోరుతున్నారుట. ఈ మధ్యలో అధికారులు పడి నలిగిపోతున్నారు. అంతే కాదు అధికారికంగా జనసేన నిర్వహించే ఏ కార్యక్రమానికి కూడా వర్మను పిలవడం లేదు అని వర్మ అనుచరులు మండిపడుతున్నారు. మా నాయకుడు త్యాగం చేయడం వల్లనే ఈ సీటు జనసేనకు వెళ్ళిందని వారు గుర్తు చేస్తున్నారు. అయితే పవన్ డిప్యూటీ సీఎం. పైగా ఆయన కూటమిలో కీలకంగా ఉన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం ఆయనకు ఎంతో గౌరవం ఇస్తున్నారు. దాంతో జనసైనికులు కూడా తమ మాటే పిఠాపురంలో నెగ్గాలని చూస్తున్నారు. మొత్తం మీద చూస్తే వర్మ విషయంలో ఒక రకంగా జనసేన లోకల్ లీడర్స్ కాస్తా ఎడం పాటిస్తున్నారు. టీడీపీ నేతలు కూడా అంతే దూరం పాటిస్తున్నారు. దాంతో పిఠాపురం నియోజకవర్గంలో కూటమి పార్టీలు రెండుగా చీలి కత్తులు దూస్తున్నాయని అంటున్నారు. జనసేనకు పవన్ కి ఇది పర్మనెంట్ సీటు అని పవన్ రాజకీయల్లో ఉన్నంతవరకూ పిఠాపురం వదలరని అంటున్నారు. దాంతో వర్మకు ఏ రకంగానూ రాజకీయంగా ఎలివేషన్ లేకుండా పోతోంది అని ఆయన వర్గం మథన పడుతోంది. ఎమ్మెల్సీ సీటు కూడా వర్మకు దక్కలేదు. మరి ఫ్యూచర్ లో వస్తుందో రాదో తెలియదు. దాంతో ఆయన తన అనుచరులు తన క్యాడర్ ని కాపాడుకోవడానికి గట్టిగానే తిరుగుతున్నారు. ఆయన చంద్రబాబుని పొగుడుతున్నారు.

## కాశి నవీన్ కుమార్

అంటు వ్యాధుల ప్రబలకుండా స్థానిక వైద్య సిబ్బందితో ప్రజలకు అవగాహన కల్పించారు. విద్యుత్ అంతరాయం వల్ల రాత్రి పూట ఇబ్బంది పడకుండా కొవ్వొత్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాశి నవీన్ మాట్లాడుతూ వరదలతో తీవ్రంగా నష్టపోయిన ప్రజలకు కూటమి ప్రభుత్వం అన్ని రకాలుగా సహాయం అందిస్తుందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బుడమేరు వాగును అశ్రద్ధ చేయడమే విజయవాడ ముంపుకు ప్రధాన కారణమన్నారు. ఇటువంటి విపత్కర పరిస్థితులలో సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల మధ్యలో ఉంటూ పని చేయడం గొప్ప విషయమన్నారు.

## మెరుగైన వైద్య సేవలు

నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో అన్న పానీయాలు, పాలు,బిస్కెట్ ప్యాకెట్లు విరివిగా పంపిణీ చేశారు. గత వారం రోజుల నుండి వరదల కారణంగా అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకుని, రోగులకు ఉచితంగా మందులు అందజేశారు. పరిస్థితులు చక్కబడగానే ఎన్డీఏ ప్రభుత్వం బాధితులను అన్ని విధాల ఆదుకుంటుందని వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో బత్తుల దంపతులు, జన సైనికులు పాల్గొన్నారు.

## సీతానగరం ఉన్నత పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం






సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం స్థానిక పువ్వాడ సత్యమాంబ స్మారక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గురువు సమాజాన్ని మారుస్తాడు. గురువు జాతీయ నిర్మాణ కర్త. కర్తవ్యం నిర్వహణలో అప్రమత్తంగా ఉంటాడు. విద్యార్థులను మంచి మార్గంలో నడిపించడానికి ప్రయాసపడే ఉపాధ్యాయులను సీతానగరం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వీరభద్ర రావు, కన్నూరి సతీష్ కుమార్, సూర్యకుమారి, బ్రహ్మాజీ, తమ్మయ్య, విశాలాక్షి ,ఉమాదేవి, శంకర్రావు (పి.డి) పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కిమ్స్ హాస్పిటల్‌లో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో చోరీ



**అమలాపురం రూరల్, విశ్వం వాయిస్ :** అమలాపురంకిమ్స్ హాస్పటల్ ప్రాంగణంలో వెంకటేశ్వర స్వామి ఆలయంలోచోరీ జరిగింది.ఆలయ అర్చకులు వేదస్తం కేశవరావు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు .కేజీ బంగారం,రెండు కేజీల వెండి ఆభరణాలు చోరీకి గల్లంతయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.సుమారు దీని విలువ 20,50,000 ఉంటుందని తెలిపారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరబాబు,సబ్ ఇన్స్పెక్టర్ శేఖర్ బాబు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## వైసీపీలో వారికే కీలక పదవులు

లెక్కలూ వేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. వైసీపీలో జిల్లా అధ్యక్షులకు జగన్ చూసే అర్హతలు కొన్ని ఉన్నాయని అంటున్నారు. ధాటిగా టీడీపీ కూటమిని ఎదుర్కోవడం, అదే విధంగా ఆర్థికంగా బలంగా ఉండటం. అలా ఉంటేనే విపక్షంలో ఉన్న పార్టీ దైనందిన కార్యక్రమాలు జోరుగా సాగుతాయని అంచనా వేస్తున్నారు. కర్నూలు జిల్లా ప్రెసిడెంట్ గా మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డికి ఆయన పట్టం కట్టారు. అదే విధంగా నంద్యాల జిల్లా ప్రెసిడెంట్ గా మరో మాజీ ఎమ్మెల్యే కాటసాని రాం భూపాల్ రెడ్డిని నియమించారు. దీని కంటే కొద్ది రోజుల ముందు అనంతపురం జిల్లా ప్రెసిడెంట్ గా మాజీ ఎమ్మెల్యే అంతత వెంకట్రామిరెడ్డికి బాధ్యతలు కట్టబెట్టారు. ఈ విధంగా రాయలసీమ నుంచి జగన్ ముందు చేసుకుంటూ వస్తున్నారు. పోయిన చోటనే వెతుక్కోవాలన్న ఉద్దేశ్యంతో రాయలసీమ నాలుగు ఉమ్మడి జిల్లాలతో పాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాల విషయంలోనే సీరియస్ గా చూస్తునారు అని అంటున్నారు. ఇక కోస్తాలో బలపడేందుకు వైసీపీ గట్టి ప్రయత్నం చేయాల్సి ఉంది. అయితే సామాజిక సమీకరణలు ఇటీవల ఎన్నికల్లో బెడిసి కొట్టినందువల్ల జగన్ ఈసారి నియామకాలలో ఏ విధంగా ఎంపికలు చేస్తారు అన్నది చూస్తున్నారు. గోదావరి జిల్లాలో బలంగా ఉన్న కాపులు వైసీపీ వైపు టర్న్ అయ్యేలా ఏ విధంగా చర్యలు తీసుకుంటారో కూడా చూడాల్సి ఉంది. ఉత్తరాంధ్ర వరకూ వైసీపీకి జగన్ కి ఒక క్లారిటీ ఉంది. బీసీ నాయకత్వాలను అక్కడ ప్రమోట్ చేయాలని చూస్తున్నారు. బొత్స సత్యనారాయణకు ఉత్తరాంధ్రా పార్టీ బాధ్యతలను కూడా కట్టబెడతారు అని అంటున్నారు. మొత్తానికి చూస్తే టీడీపీ కూటమితో ఢీ అంటే ఢీ అన్నట్లుగా వ్యవహరించాల్సిన తరుణం ఇది. అంతే కాదు పార్టీ పరంగా మీడియా ముందుకు వచ్చి ఎప్పటికప్పుడు విధానాలను చెప్పాల్సిన పరిస్థితి ఉంది. పార్టీ ఓటమి చెంది ఇబ్బందులో ఉంది. దాంతో ఖర్చులు కూడా బాగా అవుతాయి. ఆ విధంగా దేనికీ వెరవని వారే జిల్లా పగ్గాలు అందుకుంటే రానున్న కాలంలో పార్టీ బలపడుతుంది అని జగన్ ఆలోచిస్తున్నారు.

## అవార్డు గ్రహీతలకు సన్మానాలు

పురస్కారాలను అందుకున్న అమలాపురం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల పీఈటీ పరమట విష్ణు ప్రసాద్, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎంఐఎస్ కోఆర్డినేటర్ షేక్ రెహమాన్ లను ఘనంగా సత్కరించారు. వన్నెచింతలపూడి ఎస్ఎంసీ ఆధ్వర్యంలో అవార్డు గ్రహీతలకు దుస్సాల్వాలు కప్పి పూలమాలలతో ఘన సత్కారం చేశారు. ఈ సందర్భంగా విద్యా శాఖలో వారు చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయులు జి. నాగ సత్యనారాయణ ఎస్ఎంసీ చైర్మన్ ఏలిపే ముత్యాలబాబు, సీనియర్ ఉపాధ్యాయులు, పీడీ గణేష్, సీఆర్పీ కుమారి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తొలి రోజు బౌలర్లదే హవా..!

పటేల్ బ్యాటింగ్, బౌలింగ్‌లో ఆల్‌రౌండ్ ప్రతిభ చూపారు. 86 పరుగులు చేయడమే కాకుండా..2 వికెట్లు తీసుకున్నారు. అనంతపురంలోని ఆర్డీటీ స్పోర్ట్స్ సెంటర్ ప్రధాన మైదానంలో గురువారం దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా ఇండియా డీ, ఇండియా సీ జట్ల మధ్య నాలుగు రోజుల టెస్టు మ్యాచ్ ప్రారంభమైంది. ఆర్డీటీ స్పోర్ట్స్ సెంటర్ మైదానం మొదట్లో బౌలర్లకు అనుకూలిస్తుందని తెలుసుకున్న ఇండియా సీ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ టాస్ బౌలింగ్ ఎంచుకున్నాడు.

**ఇండియా డీ 164 ఆలౌట్:** ఇండియా సీ బౌలర్ల ధాటికి ఇండియా డీ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 48.3 ఓవర్లలో 164 పరుగులకు ఆలౌట్ అయ్యింది. ఇండియా సీ జట్టు బౌలర్లు విజయ్‌కుమార్ వైశాక్ 3, అన్షుల్ కాంబోజ్ 2, హిమాన్షు చౌహాన్ 2, మనవ్ సుతార్ , హ్రితిక్ షోకీన్ చెరో వికెట్ తీసుకున్నారు. ఇండియా డీ జట్టులో శ్రేయస్ అయ్యర్ 16 బంతుల్లో ఒక బౌండరీ సాధించి కేవలం 9 పరుగులు మాత్రమే వైఖాక్ బౌలింగ్‌లో వికెట్ కీపర్ అభిషేక్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. దేవదత్ పడిక్కల్ 0, రికీ బుయి 13 పరుగులు మాత్రమే చేశారు. 7వ నెంబర్ ఆటగాడిగా బరిలో దిగిన అక్షర్ పటేల్ మొదట్లో నెమ్మదిగా ఆడుతూ..ఆ తర్వాత మెరుగు ఇన్నింగ్స్ ఆడాడు. అవకాశం దొరికినప్పుడల్లా బంతిని బౌండరీ, సిక్సర్‌గా మలిచాడు. లాంగ్ ఆఫ్ మీదుగా కొట్టిన ఓ సిక్సర్ స్టేడియం బయట పడింది. 118 బంతులు ఎదుర్కొని 6 ఫోర్లు, 6 సిక్సర్ల సహాయంతో 86 పరుగులు చేసిన అక్షర్..షోకీన్ బౌలింగ్‌లో అవుటయ్యాడు. అతనికి తోడుగా అర్షదీప్ సింగ్ 13 పరుగులు చేశాడు. అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్ 9వ వికెట్‌కు 84 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పడం విశేషం.

**ఎదురీదుతున్న ఇండియా సీ:** ఇండియా సీ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో ఎదురీదుతోంది. ఆటముగిసే సమయానికి తమ తొలి ఇన్నింగ్స్ 33 ఓవర్లలో 4 వికెట్లు 91 పరుగులు చేసింది. స్టార్ ఆటగాడు రుతురాజ్ గైక్వాడ్ 19 బంతులు ఎదుర్కొని బౌండరీతో కేవలం 5 పరుగులు చేశాడు. ఐపీఎల్ స్టార్లుఈ సాయి సుదర్శన్ 7, రజిత్ పటీదార్ 13, మరో బ్యాట్స్‌మెన్ ఆర్యన్ జుయల్ 12 పరుగులు చేసి ఔట్ అయ్యారు. కాగా బాబా ఇంద్రజిత్ 15, అభిషేక్ పోరెల్ 32 క్రీజ్‌లో ఉన్నారు. ఇండియా డీ బౌలర్లలో హర్షిత్ రాణా, అక్షర్ పటేల్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు.

**కిక్కిరిసిన ఆర్డీటీ స్పోర్ట్స్ సెంటర్:** భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులు దులీప్ ట్రోఫీలో పాల్గొంటున్నారని తెలుసుకున్న క్రికెట్ అభిమానులు భారీ సంఖ్యలో ఆర్డీటీ స్పోర్ట్స్ సెంటర్‌కు తరలివచ్చారు. క్రికెట్ అభిమానులతో స్టేడియం కిక్కిరిసిపోయింది. మ్యాచ్ ఆద్యంత ఈలలు, కేకలతో హోరెత్తింది. ఏసీఏ త్రీమెన్ కమిటీ సభ్యులు మాంఛోఫెర్రర్, ఆర్డీటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అన్నేఫెర్రర్, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న తదితరులు పర్యవేక్షించారు.

# ఎడిటర్ వాయిస్

## దేనికి సంకేతం ?

గడిచిన పదిహేను నెలల కాలంలో ఇంత తక్కువ స్థాయిలో జిడిపి వృద్ధి నమోదు కావడం ఇదే మొదటిసారి. గత ఏడాది ఇదే కాలంలో 8.2 శాతంగా జిడిపి వృద్ధి ఉంది. రిజర్వు బ్యాంకు అంచనాల కన్నా కూడా ఈ ఏడాది సాధించిన వృద్ధి చాలా తక్కువ. గత సంవత్సరం ఏడాది పొడవునా సగటున 8 శాతం జిడిపి వృద్ధి నమోదు కావడంతో ఈ ఏడాది తొలి త్రైమాసికంలో 7.2 శాతం జిడిపి వృద్ధిని తొలుత ఆర్‌బిఐ అంచనా వేసింది. ఆ తరువాత దానిని సవరించి 7.1 శాతం వృద్ధి ఖాయమని పేర్కొంది. దానికి భిన్నంగా వాస్తవ గణాంకాల్లో గణనీయమైన తగ్గుదల నమోదు కావడంతో భిన్న వ్యాఖ్యానాలు వెలువడుతున్నాయి. మరోవైపు స్థూల విలువ జోడింపు (గ్రాస్ వాల్యూ యాడెడ్-జివిఎ) గణాంకాలు కూడా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తగ్గు ముఖం పట్టాయి. జివిఎ 8.3 శాతం నుండి 6.8 శాతానికి తగ్గినట్లు తాజా గణాంకాలు చెబుతున్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థ శరవేగంగా అభివృద్ధి చెందుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోడితో పాటు, ఆయన వందిమాగాధులు ప్రతిరోజు ఘనంగా చెప్పుకుంటున్న సమయంలోనే వృద్ధి లెక్కల్లో వేగవంతమైన తిరోగమనం చోటుచేసుకోవడం గమనార్హం. ఈ పతనానికి గల కారణాలను గుర్తించి సరిదిద్దడానికి బదులుగా మోడీ ప్రభుత్వం సాకులు వెతుకుతోంది. ఎన్‌ఎస్‌ఓ గణాంకాలు వెల్లడించిన తరువాత స్పందించిన ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పతనానికి కారణంగా చూపడం విడ్డూరం. ఎన్నికల కోడ్ కారణంగా వివిధ పథకాలపైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసే వ్యయం గణనీయంగా తగ్గడమే దీనికి ప్రధాన కారణమని ఆయన అన్నారు. వ్యవసాయ రంగంలో నెలకొన్న పరిస్థితులు మరో కారణమని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సలహాదారు వి.అనంత నాగేశ్వరన్ కూడా ప్రభుత్వ ఖర్చు తగ్గుముఖం పట్టడం వృద్ధి పతనానికి కారణమని అన్నారు. ఇది ఆర్థిక వ్యవస్థ పురోగతికి ప్రభుత్వ వ్యయం పెరుగుదల కారణమని అంగీకరించినట్టే. కానీ దీనిని అవకాశంగా తీసుకుని ప్రైవేటు భాగస్వామ్యాన్ని మరింతగా పెంచాలని, ప్రభుత్వ రంగ సంస్థల మానిటైజేషన్‌ను మరింత వేగంగా పూర్తి చేయాలన్న సూచనలు 'కార్పొరేట్' మేధావుల నుండి వస్తున్నాయి. అయితే, వాస్తవం దానికి భిన్నం. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాలే ఈ పరిస్థితికి కారణం. ఆ విధానాల కారణంగానే దేశంలో ప్రజల మధ్య అంతరాలు పెరుగుతున్నాయి. దేశంలో పెరుగుతున్న పేదరికాన్ని, ఆకలి కేకలను ఐక్యరాజ్యసమితి నుండి అనేక అంతర్జాతీయ నివేదికలు ఎత్తి చూపాయి. నిరుద్యోగం, ఉపాధి రహిత పరిస్థితులు పెరుగుతున్న తీరును అనేక నివేదికలు వివరించాయి. పెరుగుతున్న నిత్యావసర ధరలు చుక్కలను చూడటం ప్రజానీకానికి రోజూ అనుభవంలో ఉన్నదే! దీనిని నివారించడానికి ప్రభుత్వ ఖర్చును, ముఖ్యంగా పేదల కోసం చేసే ఖర్చును భారీగా పెంచాలని, ప్రజల కొనుగోలు శక్తిని పెంచడానికి, ఉపాధి కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎందరో నిపుణులు, ఆర్థికవేత్తలు సూచించినా కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలుకు నిధుల దిగ్గోతే దీనికి నిదర్శనం!



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

## సీతానగరం ఉన్నత పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం





**సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం స్థానిక పువ్వాడ సత్యమాంబ స్మారక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గురువు సమా జాన్ని మారుస్తాడు. గురువు జాతీయ నిర్మాణ కర్త. కర్తవ్యం నిర్వహణలో అప్రమత్తంగా ఉంటాడు. విద్యార్థులను మంచి మార్గంలో నడిపించడానికి ప్రయాసపడే ఉపాధ్యాయులను సీతానగరం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు వీరభద్ర రావు, కన్నూరి సతీష్ కుమార్, సూర్యకుమారి, బ్రహ్మాజీ, తమ్మయ్య, విశాలాక్షి ,ఉమాదేవి, శంకర్రావు (పి.డి) పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల్ని తీర్చిదిద్దడంలో
# ఉపాధ్యాయులదే కీలక పాత్ర

### జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్



**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** భావి భారత పౌరులను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులది కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో గురువారం ఉదయం అమలాపురం కలెక్టరేట్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మొదటిగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ, మండల పరిషత్, జిల్లా పరిషత్ ,రెసిడెన్షియల్ , సోషల్ వెల్ఫేర్ ప్రాథమిక ,ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ ఉత్తమ సేవలు అందించిన 42 మంది ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ... భావి భారత పౌరులను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. సమాజంలో విద్యా రంగానికి అత్యధిక ప్రాముఖ్యత ఉందని .. విద్యా రంగంలో నేడు చేసిన సంస్కరణల ప్రభావం తెలియాలంటే 20 నుంచి 25 సంవత్సరాలు పడుతుందన్నారు. 1970 వరకు భారతదేశం ,దక్షిణకొరియా విద్యాభివృద్ధిలో ఒకే స్థాయిలో ఉండేవని.. దక్షిణ కొరియాలో విద్యావ్యవస్థలో చేసిన సంస్కరణల మూలంగా 1990 నాటి కి ప్రపంచ దేశాలలోనే అగ్రస్థానంలో నిలిచిందని తెలిపారు. ఉపాధ్యాయులందరూ పాఠశాల్లోని ప్రతి ఒక్క విద్యార్థిపై ప్రత్యేక దృష్టి సారించి చదువుతో పాటు సమాజానికి అవసరమైన విలువలు నేర్పి ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థులు బాల్యంలో తల్లిదండ్రులతో కంటే ఉపాధ్యాయులతో ఎక్కువ సమయం గడుపుతారని.. వారిని బావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలన్నారు. గడిచిన 400 సంవత్సరాల లో భారతదేశంలో విద్యా వ్యవస్థలో వచ్చిన మార్పులను వివరించారు. 400 సంవత్సరాల క్రితం గురుకుల పాఠశాలలు ఉండేవని.. విద్యార్థులు గురుకులాలలో ఉండి విద్యను అభ్యసించే వారన్నారు. 1970 నాటికి విద్య అనేది స్టూడెంట్ సెంట్రిక్ గా మారిందన్నారు. తరువాత ఇన్ఫ్రాస్ట్రక్చర్ సెంట్రిక్ గా డిజిటలైజేషన్ వచ్చిందని... ప్రస్తుతం పేరెంట్ సెంట్రిక్ గా మారి పిల్లలకు ఏమి నేర్పించాలో తల్లిదండ్రులే అడుగుతున్నారని తెలిపారు. కాని సమాజంలోని విషయాలన్నీ ఉపాధ్యాయులకు ఎక్కువగా తెలుస్తాయని ..ఉపాధ్యాయులే పిల్లల కు అవసరమైనవి నేర్పే విధంగా విద్యావ్యవస్థలో మార్పులు రావాలన్నారు. విద్యార్థులు విద్యతోపాటు ఆటలు, ఎక్స్ట్రా కరికులర్ యాక్టివిటీస్ మీద కూడా దృష్టిపెట్టేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ప్రతి సంవత్సరం విద్యార్థులకు స్పోర్ట్స్ డే నిర్వహించేలా ప్రణాళికలు చేస్తున్నామన్నారు. నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం రోజున సమాజం, భారతదేశం,ఆంధ్ర ప్రదేశ్ రాజకీయ వ్యవస్థ , రాజ్యాంగ వ్యవస్థ తదితర అంశాలపై డిబేట్లు, ఎలక్యూషన్, ఎస్సే రైటింగ్ తదితర పోటీలను నిర్వహించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఈ సంవత్సరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులందరినీ అభినందించారు. ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శాసనమండలి సభ్యులు ఇళ్ళ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... ఎంతటి గొప్ప వ్యక్తులైనా మొదటి అడుగు ప్రాథమిక పాఠశాలలోనే మోపుతారని.. అందుకే ఉపాధ్యాయులందరికీ విశిష్ట ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులందరూ వృత్తి ఔన్నత్యాన్ని నిలబెట్టాలని.. బుద్ధులు చెప్పే మాస్టర్లు దారితప్పితే సమాజం క్షమించదని పేర్కొన్నారు. పాఠశాలలో నేటి సమాజానికి అవసరమైన మనుషులను తయారు చేయాలన్నారు. విద్యార్థులు చిన్నతనం నుండి పాఠశాలలో ఎక్కువ సమయం గడుపుతున్న మూలంగా ఉపాధ్యాయుల యొక్క వ్యవహార శైలిని కూడా విద్యార్థులు గమనిస్తుంటారని.. అందుచేత ఉపాధ్యాయులు చక్కని ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. ఉపాధ్యాయులు అన్ని కోణాలలో ఆలోచించగలిగి విశ్వవ్యాప్తమైన దృష్టి కలిగి ఉండాలన్నారు. రోజురోజుకీ సమాజం విద్యావంతమైనప్పుడు సమాజంలో నేరాలు ఘోరాలు ఎందుకు పెరుగుతున్నాయని ప్రశ్నించారు. బడిలో రాజ్యాంగ మనుష్యులను తయారు చేయాలని .. ఆ మనుషులు లౌకిక సోషలిస్టు భావాలు కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు శాస్త్రీయం గా ఆలోచించే విధంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో అమలాపురం మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి, ఎంపీపీ కుడిపూడి భాగ్యలక్ష్మి, జడ్పీటీసీలు హరి రామ్ గోపాల్, సంపత్ కుమార్, డీఈవో కమల కుమారి, సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఏ మధుసూదన్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## "అంకితభావంతో పని చేస్తే
# ఉత్తమ గుర్తింపు"

### ఉత్తమ ఉపాధ్యాయని అవార్డు గ్రహీత ఉందుర్తి సుబ్బారావు

### మాస్టర్‌కు కలెక్టర్ చేతులమీదుగా సత్కారం

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం మండలం లాలాచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడి గా పనిచేస్తున్న ఉందుర్తి సుబ్బారావు మాస్టారు గత 24 సంవత్సరాలుగా తాను పనిచేస్తున్న పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు చక్కని విద్యాబోధన అందించడంతోపాటు, పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ఐటిసి, ఓఎన్జిసి, కోకోకోలా, జిఎంఆర్, వాష్ ఎన్జీవో మొదలగు వివిధ సంస్థల ద్వారా సుమారు 30 లక్షల రూపాయల సి ఎస్ ఆర్ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది మరియు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా విద్యార్థుల్లో సైన్స్ పట్ల మక్కువ పెంచడానికి అనేక ప్రాజెక్టులు రూపకల్పన చేయించడం, ఆరుసార్లు రాష్ట్రస్థాయి, ఒక మారు జాతీయస్థాయిలో ఉత్తమ ప్రాజెక్టులుగా ఎంపిక కావడానికి గైడ్ టీచరుగా ఎంతో కృషి చేసినారు. ఉపాధ్యాయులకు జరిగే వివిధ రకాల శిక్షణా కార్యక్రమాల్లో రిసోర్స్ పర్సన్ గాను వ్యవహరించడం జరిగింది. అక్షర గోదావరి ఉద్యమంలో అక్షర వాలంటీర్ గా అక్షర ప్రేరక్క గా,అక్షర గోదావరి మోడల్ ప్రారక్ గా,అనపర్తి మండల అక్షరాస్యత అధికారిగా, వయోజన విద్యా శాఖలో ఉత్తమ పురస్కారాలు పొందడం జరిగింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్, మదర్ తెరిసా డాక్టర్ అబ్దుల్ కలాం,డాక్టర్ దామోదరం సంజీవయ్య వంటి మహనీయుల జీవిత చరిత్ర మరియు అనపర్తి నగర చరిత్రలను రచించి పుస్తకాలుగా ముద్రించి సుమారు 20 వేల పుస్తకాలను విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా అందజేయడం జరిగింది. 2012 సంవత్సరంలో మదర్ తెరిసా సేవాసమితినీ స్థాపించి సదరు సేవాసమితి ద్వారా ప్రతి సంవత్సరం క్రమం తప్పక విద్యార్థిని విద్యార్థుల్లో నైతిక విలువలు దేశభక్తి పెంపొందించడానికి వివిధ రకాల పోటీలను నిర్వహించి విలువైన బహుమతులు అందజేయడం జరిగింది. కోవిడ్ 19 కోనసీమ జిల్లాల్లో వరదలు సంభవించిన సమయాల్లో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఆర్థిక సహాయం అందించుట నిరాశ్రయులను అన్ని రకాలుగా ఆదుకుంటా వంటి కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించడం జరుగు తున్నది. ఈ విధంగా ఉపాధ్యాయుడి గానే కాకుండా ఒక సోషల్ వర్కర్‌గా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్, స్వర్ణాంధ్ర మొదలగు సంస్థల ద్వారా అనేక అవార్డులు రివార్డులు పొందడం జరిగింది. ఒక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడిగా సమాజ అభివృద్ధికి విశేషమైన కృషి చేస్తున్న సేవలను గుర్తించి తూర్పుగోదావరి జిల్లా పాఠశాల విద్యా శాఖ వారు 2024 సంవత్సరం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఉందుర్తి సుబ్బారావు మాస్టర్ ని ఎంపిక చేసి తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం ఆనం కళా కేంద్రంలో జరిగిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ప్రధాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రశాంతి, అనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులు నల్ల మిల్లి రామకృష్ణారెడ్డి , తూర్పు గోదావరి జిల్లా విద్యాశాఖ అధికారి వాసుదేవరావు, జిల్లా ఉప విద్యాశాఖ అధికారి నారాయణ మొదలగు జిల్లా స్థాయి అధికారులు చేతులు మీదుగా ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు అందుకోవడం జరిగింది.

# క్రైం వాయిస్

## పదో తరగతి అర్హతతో రైల్వే ఉద్యోగాలు




నిరుద్యోగులకు నార్త్ ఈస్టర్న్ రైల్వే ఓ శుభవార్తను అందించింది. మొత్తం 1104 అప్రెంటిస్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఎటువంటి రాతపరీక్ష లేకుండానే అర్హతగల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తోంది. గోరఖ్‌పూర్‌లోని రైల్వే రిక్రూట్‌మెంట్ సెల్- నార్త్ ఈస్టర్న్ రైల్వే.. ఎన్‌ఈఆర్ పరిధిలోని పలు యూనిట్లలో అప్రెంటిస్‌షిప్ శిక్షణకు సంబంధించి అర్హులైన అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరిస్తోంది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 1104 అప్రెంటిస్ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ పోస్టులకు అప్లయ్ చేయాలనుకునేవారు కనీసం 50 శాతం మార్కులతో పదో తరగతి, సంబంధిత ట్రేడ్‌లో ఐటీఐ ఉత్తీర్ణత సాధిస్తే సరిపోతుంది. అభ్యర్థులు ఇతర పూర్తి వివరాల కోసం ఈ వెబ్‌సైట్‌ను https://apprentice.rrcner.net సంప్రదించగలరు. ఈ నోటిఫికేషన్‌లో భాగంగా ఫిట్టర్, వెల్డర్, ఎలక్ట్రీషియన్, కార్పెంటర్, పెయింటర్, మెషినిస్ట్, టర్నర్, మెకానిక్ డీజిల్, ట్రిమ్మర్ ట్రేడుల్లో పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇతర పూర్తి వివరాలు.. ఈ పోస్టులకు మెట్రిక్యులేషన్, ఐటీఐ పరీక్షల్లో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుంది. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు రూ. 100 చెల్లించాల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, ఈడబ్ల్యూఎస్, మహిళా అభ్యర్థులకు ఫీజు చెల్లింపు నుంచి మినహాయింపు ఉంటుంది. ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. 12.06.2024 నాటికి 15 నుంచి 24 సంవత్సరాల మధ్య వయసు ఉన్నవారు మాత్రమే ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోగలరు. ఆన్‌లైన్‌లో అప్లయ్ చేసుకునేందుకు జులై 11, 2024 చివరితేదిగా నిర్ణయించడమైనది. ఇందులో ఎంపికయినవారికి ఒక సంవత్సరం పాటు శిక్షణ వ్యవధి ఉంటుంది. పరీక్ష లేకుండానే..పదోతరగతి అర్హతతో పోస్టల్ శాఖలో కొలువులు.. డబ్బులు అడుగుతున్న టీడీపీ ఎమ్మెల్యే? ఖాళీగా ఉన్న యూనిట్లివే... మెకానికల్ వర్క్‌షాప్ (గోరఖ్‌పూర్), సిగ్నల్ వర్క్‌షాప్ (గోరఖ్‌పూర్ కంటోన్మెంట్), బ్రిడ్జ్ వర్క్‌షాప్ (గోరఖ్‌పూర్ కంటోన్మెంట్), మెకానికల్ వర్క్‌షాప్ (ఇజ్జత్‌నగర్), డీజిల్ షెడ్ (ఇజ్జత్‌నగర్), క్యారేజ్ అండ్ వ్యాగన్ (ఇజ్జత్‌నగర్), క్యారేజ్ అండ్ వ్యాగన్ (లఖ్‌నవూ జంక్షన్), డీజిల్ షెడ్ (గోండా), క్యారేజ్ అండ్ వ్యాగన్ (వారణాసి) యూనిట్లలో ఈ ఖాళీలున్నాయి.

### ముఖ్యమంత్రి సహాయ నిధికి సీనియర్ జర్నలిస్ట్
## కె విశ్వనాథ్ విరాళం



**అమలాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి సీనియర్ జర్నలిస్ట్ అమలాపురం రాజ్ న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ కె విశ్వనాథ్ 25 వేల రూపాయలు విరాళం ఇచ్చారు.ఈ మేరకు ఆయన గురువారం ఉదయం అమలాపురం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ని కలిసి చెక్కును అందించారు. తన వంతు బాధ్యతగా సహాయం అందించిన విశ్వనాథ్‌ను కలెక్టర్ అభినందించారు.


### సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు నివాళులర్పించిన
## ఎం.డి ఉస్మాన్, పట్టాభి రామయ్య



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎండి ఉస్మాన్, రాష్ట్ర ఎన్.ఎస్.యు.ఐ ప్రధాన కార్యదర్శి పట్టాభి రామయ్య, మరియు ఎన్.ఎస్.యు.ఐ విద్యార్థులు నివాళులర్పించారు.

## విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేది గురువే

### జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి.. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు కలెక్టర్ చేతుల మీదుగా అవార్డుల ప్రధానం.



**కోరుకొండ, విశ్వంవాయిస్ న్యూస్ :** విద్యార్థుల్లో ప్రతిభ నైపుణ్యాలను గుర్తించి వారిని భావి భారతపౌరులుగా తీర్చిదిద్దేది గురువేనని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి అన్నారు. గురువారం రాజమహేంద్రవరం శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో మాజీ ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినం సందర్భంగా గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో వివిధ కేటగిరీల కింద 70 మంది ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులు అందజేయడం జరిగిందనన్నారు. జిల్లాస్థాయిలో 17 మంది ప్రధానోపాధ్యాయులు, ఆరుగురు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, 28 మంది స్కూల్ అసిస్టెంట్లు, ఒకరు ఫిజికల్ ట్రైనింగ్ ఉపాధ్యాయులు, 17 మంది సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయులు( ఎస్ జి టి) క్యాటగిరిలో ప్రతిభ కనబరిచిన ప్రధానోపాధ్యాయులకు కలెక్టర్ ప్రశాంతి, అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి, అడిషనల్ ఎస్పీ ఏవి సుబ్బారావు తదితరులు చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందజేసి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తే, గురువు విద్యాబుద్ధులతో పాటు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతారన్నారు. కోరుకొండ మండలం మధురపూడి మండల ప్రజా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న రెడ్డి నాగేశ్వరరావుకు కలెక్టర్ ప్రశాంతి, నల్లమిల్లి రామ కృష్ణారెడ్డి చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందజేసి పూలమాలవేసి ఘనంగా సత్కరిస్తూ అభినందించారు. ఈయన బూరుగుపూడి, గుమ్ములూరు, మధురపూడి గ్రామాల్లోని పాఠశాలలో సుమారు 40లక్షల సి ఆర్ ఎస్ నిధులు తేవడానికి విశేషంగా కృషి చేసి అదనపు భవనాల నిర్మాణానికి తోడ్పడ్డారు. విద్యార్థులకు టిఎల్‌ఎం విద్యాబోధన, డ్రాప్ అవుట్ నివారించడం, పాఠశా లలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడానికి మొక్కలు పెంపకం వంటి కార్యక్రమాలలో చురుకైన పాత్ర పోషించారని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కే వాసుదేవరావు, ఎస్ సుభాషిణి, మండల విద్యాశాఖ అధికారి టి కుశలోవ దొర, తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా రాజమహేంద్రి మహిళ జూనియర్, డిగ్రీ ,పీ.జీ.కళాశాలలో

# ఉపాధ్యాయ దినోత్సవం వేడుక

**గురుపూజోత్సవ వేడుకలో పూర్వపు విద్యార్థిని, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు అందుకున్న డాక్టర్ కుమారి శ్రీవత్సల శర్మ ను సత్కారం**







**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** గురువారం ఉదయం స్థానిక గోకవరం బస్టాండ్ వద్ద ఉన్న రాజమహేంద్రి మహిళ జూనియర్, డిగ్రీ మరియు పీ.జీ. కళాశాల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురుపూజోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు.ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి మరియు ప్రిన్సిపాల్ తేతలి సత్య సౌందర్య పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కళాశాల పూర్వ విద్యార్థిని అయిన డాక్టర్ కుమారి శ్రీవత్సల శర్మ కి శాలువా కప్పి, జ్ఞాపికను బహుకరించి,పూలదండ వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ శ్రీవత్సల సాధించిన విజయాలలో ప్రధానమైనది గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో తన పేరు నమోదు అవ్వడం ఆ సర్టిఫికెట్ ని భారత మాజీ రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ చేతుల మీదుగా తీసుకోవడం జరిగిందని, మరియు రాజమహేంద్రవరంలోని ప్రఖ్యాత గవర్నమెంట్ కాలేజీ అటానమస్ లో ఫైనాన్స్ ఆర్ట్స్ విభాగంలో అధ్యాపకురాలుగా పనిచేస్తూ సొంతంగా శ్రీ లలితా ఐశ్వర్యాంబిక నృత్య క్షేత్రాన్ని స్థాపించి సుమారుగా 80 మంది విద్యార్థులకు పైగా కూచిపూడి నృత్య%శీ% లో శిక్షణ అందిస్తూ వారిని విద్యార్థులు నృత్య పరీక్షల్లో ఉత్తీర్ణత పొందేలా చూస్తున్నారని అన్నారు. తేతలి సత్య సౌందర్య మాట్లాడుతూ శ్రీవత్సల తన ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ కోర్సులను రాజమహేంద్రి మహిళా కళాశాలలోనే చదవడం చాలా గర్వంగా ఉందని కొనియాడుతూ ఆదికవి నన్నయ యూనివర్సిటీ గేయం కి ప్రఖ్యాత గాయకుడు స్వర్గీయ ఎస్పీ బాలసుబ్రమణ్యం పాడగా ఆ గేయానికి శ్రీవత్సల నృత్యాన్ని ప్రదర్శించడం చాలా గర్వకారణమని విద్యలో ఇంకా ఆగకుండా లా కూడా పూర్తిచేసింది అని చెబుతూ ముట్ కోర్ట్ కాంపిటేషన్ ఆర్గ్యుమెంట్స్ లో రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని పొంది ఎం.ఏ. కూచిపూడి డ్యాన్స్, ఎం.ఏ. లిటరేచర్, శ్రీకృష్ణ తత్వ నృత్య రూపకంలో పిహెచ్ డి పొందా లని, కూచిపూడి నృత్యంలో నాట్య మయూరి, నాట్య తపస్వి, నృత్య కేలిక మొదలగు పురస్కారా లు పొందారని అన్నారు. ఇంత ఎత్తుకు ఎదిగిన శ్రీవత్సల మన రాజమహేంద్రి మహిళా కళాశాలలో చదువుకోవడం కళాశాలకు గర్వకారణంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత శ్రీవత్సల మాట్లాడుతూ ఇంటర్మీడియట్ రాజమహేంద్రి మహిళా కళాశాలలోనే 2015-2017 సంవత్సరంలో చదివా నని, డిగ్రీ కూడా ఇదే కళాశాలలో 2017- 20 మధ్యన చదివానని చెబుతూ విద్యార్థులు ఎంత ఎత్తుకి ఎదిగిన ఒదిగి ఉండాలని నా జీవితాంతం కూడా అలా ఒదిగి ఉండి ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని కాంక్షతో ముందుకు వెళ్తానని అన్నారు. ఇంతటి విజయానికి పునాది వేసిన రాజమహేంద్రి మహిళ కళాశాలకు, గురువులకు రాజమహేంద్రి కళాశాల నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.



### ద్వారపూడిలో

# పోలీస్ పహారా

**విగ్రహ ఏర్పాటు వివాదం.. రెండు వర్గాల్లో ఉత్కంఠత**

**మండపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట మండలం ద్వార పూడి లో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. సెక్షన్ 144 అమలు లో వుంది.నిషేధాజ్ఞలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.ఇటీవల డాక్టర్ బి అర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కు సంబందించి ఇరువర్గాలు మధ్య వివాదం చోటుచేసుకుంది. పోలీస్ లు రంగప్రవేశం చేశారు. ఏక్కడ అవాంచనీయ సంఘటనలు జరగకుండా గస్తీ ఏర్పాటు చేసినట్లు రూరల్ సీఐ పీతల దొర రాజు పేర్కొన్నారు. గ్రామంలో ఇరువర్గల్లో ఉత్కంఠత నెలకొంది. ప్రశాంతం గా వుండే గ్రామంలో చిచ్చు రేగడం పై ప్రజలు ఆందోళ వ్యక్తం చేశారు.

**అసలేం జరిగింది :** గ్రామంలోని ప్లైఓవర్ జంక్షన్ వద్ద అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు ఇటీవల కొందరు ప్రయత్నించారు. ఈ విషయం తెలిసిన ఇతర సామాజిక వర్గాల యువకులు కొందరు విగ్రహం ఏర్పాటును అడ్డుకునేందుకు గుమిగూడారు. ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. పరిస్థితిని చక్కబెట్టేందుకు గ్రామ పెద్దలు, రాజకీయ పార్టీల నాయకులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. రామచంద్రపురం ఆర్డీవో సుధాకర్ గ్రామానికి విచ్చేసి వివాదానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఒక దశలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. రామచం ద్రపురం డీఎస్పీ రామకృష్ణ ద్వారపూడి వచ్చి పరిస్థితి సమీక్షించారు. కాగా విగ్రహం ఏర్పాటు కు ఓ వర్గం పట్టుబడుతుంది. జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ఇక్కడ పరిస్థితి పై అరా తీశారు.

### ఉత్తమ ఉపాధ్యాయుడుగా

# నారాయణ మూర్తి

**కాజులూరు ఉన్నత పాఠశాల నుండి ఎంపికైన జిల్లా ఉత్తమ ఉపాద్యాయుడు**



**రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** కరప గ్రామ వాసి అయిన చింతా నారా యణ మూర్తి 2002లో విద్యా వాలంటీర్‌గా నాలుగు సంవత్సరాల పాటు కరప ఉన్నత పాఠశాలలో పని చేయడం జరిగింది. తదుపరి 2005 లో శంఖవరం శ్రీపర్వత సత్యనారాయణ మూర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్తి స్థాయి ఉపాధ్యాయవృత్తిని చేపట్టి తదుపరి 2009 లో శ్రీ పబ్బినీడి పాపారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గురజనాపల్లి లోనూ 2017 లో మళ్లీ శంఖవరం ఉన్నత పాఠశాల లోనే పనిచేసి 2023 లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాజులూరు లో జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా 19 సంవత్సరాల సర్వీస్ లో ఇతను అనేక మంది విద్యార్థులను ఉన్నత స్థాయి లోకి తీసుకు వెళ్ళడం జరిగింది.అనేక మంది విద్యార్థులు జాతీయ ఉపకార వేతన పరీక్ష స్కాలర్ షిప్ సాధించేలా చేయడం జరిగింది.అలానే వృత్తి రీత్యా ఉపాధ్యాయుడైనా ప్రవృత్తి రీత్యా సంఘ సేవకుడిగా తన మాతృమూర్తి చింతా చంద్రావతి పేరు మీదుగా అనేక సేవాకార్యక్రమాలు చేయడమే కాకుండా, చేయూత స్వచ్ఛంద సంస్థ వ్యవ స్థాపక ఆర్థిక కార్యదర్శిగా రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది అభాగ్యులకు వైద్యపరంగానూ,విద్యా పరంగాను సహాయం చేయడం మరియు ఆకలి గొన్న వారికి ఆకలి తీర్చడం రక్త కొరతతో ఇబ్బంది పడుతున్న వారికి రక్తాన్ని అందించడం కోసం స్వయంగా తానే 19 సార్లు రక్తాన్ని అందించిన ఘనత ఈయనకే దక్కింది.వీరిద్దరినీ మండల విద్యాశాఖాధికారులు ఎస్. డేవిడ్,పి.జాన్ పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ పెంటపాటి పద్దరాజు, పాఠశాల ఉపాద్యాయ బృందం గ్రామస్తులు అభినందించడం జరిగింది.

### విద్యార్థుల జీవితంలో

# ఉపాధ్యాయులదే కీలకపాత్ర

**విద్యార్థులకు రోల్ మోడల్ టీచర్లే... డా.హిప్నో పద్మా కమలాకర్, బి.రామారావు**

**ఘనంగా ఇందిరా పార్క్ లో ఉపాధ్యాయుల దినోత్సవం వేడుకలు**




**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** ఉపాధ్యాయులు పిల్లలకు రోల్ మోడల్‌గా ఉండాలని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డా.హిప్నో పద్మా కమలాకర్ అన్నారు.విద్యార్థుల జీవితంలో కీలకపాత్ర పోషించే టీచర్లు ఎంతో బాధ్యతగా ఉండాలన్నారు. యోగాగురువు బి.రామారావు, నవభారత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.టిచర్ గా ఎన్నో వెలమంది విద్యార్థులను తీర్చిదిద్ది, రిటైర్ అయిన యోగా గురువుగా ఎంతో మందికి ఆరోగ్యం అందిస్తున్న బి.సరోజిని, రామారావు, రాజేంద్ర కుమార్, బి.రామరావు,వేంకటేశ్వర్లు, ప్రకాష్, సుబ్బారావు, శ్రీలత, పూర్ణ కుమారి, యశోద, హిమజ,యోగా సాధకులు, డా.హిప్నో పద్మా కమలాకర్ ఘనంగా సత్కరించారు.

ఆమె మాట్లాడుతూ చదువు ఆటలు ఆడుకున్నంత ఆసక్తికరంగా ఉండాలన్నారు. ప్రపంచంలో ఉపాధ్యాయుడికి ఉన్న స్థానం వెలకట్టలేనిదని, టిచర్ ట్రైనింగ్ ఇచ్చే విద్యాసంస్థలను సంస్కరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. భారత రెండో రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సంద ర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకొంటోందని తెలిపారు. విద్యార్థుల జీవితంలో కీలకపాత్ర పోషించే టీచర్లు ఎంతో బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ప్రైవేటు బడులు, కళాశాల లో అధ్యాపక అర్హత ప్రమాణాలు సరిగా ఉండటం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఉపాధ్యాయులను సంస్కరించి, బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ క్వెస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా టిచర్ ట్రైనింగ్ ఇస్తున్నారని తెలిపారు.

# అంబేద్కర్ విగ్రహం తొలగించడం హేయమైన చర్య

**కూటమి ప్రభుత్వం హౌస్ అరెస్టుల పర్వం కొనసాగిస్తుంది**

**నిరసన తెలిపే హక్కు కూడా ఈ ప్రజాస్వామ్యంలో లేదా : మాజీ ఎంపీ హర్ష కుమార్**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ద్వారపూడిలో అంబేద్కర్ విగ్రహం తొలగించడం ఆమానుషమని, పథకాలు పెడచెవిన పెట్టి హౌస్ అరెస్టుల పర్వం కొనసాగిస్తుందని మాజీ ఎంపీ హర్ష కుమార్ ఆరోపించారు. గురువారం ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. ద్వారంపూడిలో పోలీసుల సమక్షంలో దళితులు గత రాత్రి అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసుకున్నారని దానిని కూటమి ప్రభుత్వం స్పెషల్ ఫోర్స్ పంపించి దళితులపై లాఠీచార్జి చేసి అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించారని ఆ ప్రదేశంలో వంగవీటి మోహన రంగా విగ్రహం పెట్టేందుకు ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. దళితులకు జరిగిన అన్యాయంపై తాను వెళ్లే ప్రయత్నం చేస్తున్నందున తనను హౌస్ అరెస్టు చేయడం దౌర్జన్యమన్నారు. దళితులెవరు నిరసన తెలుపకుండా ద్వారపూడిలో పోలీస్ ఫీకెట్లు ఏర్పాటు చేశారని, మార్గ మధ్యలో కడియం, రాజానగరం, వేమగిరి, అనపర్తి, మండపేట పలుచోట్ల నుండి నిరసనకారులు ద్వారపూడి రాకుండా అనేక ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. వంగవీటి మోహనరంగా అంటే మాకు అభిమానమేనని ఆ విగ్రహాన్ని పెట్టేందుకే అంబేద్కర్ విగ్రహం తొలగించడం సబబు కాదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి సుమారు రెండు నెలలు అయిందని ఇప్పటి వరకు పెన్షన్లు, అన్నా క్యాంటీన్లు మాత్రమే వెలుగులోకి తీసుకొచ్చి మిగిలిన హామీలను తుంగలోకి తొక్కారని ఎద్దేవా చేశారు. నిరసన తెలుపుకునే హక్కు ప్రతీ మానవునికి ఉందని గతం గుర్తు చేసుకోవాలని హెచ్చరించారు.

# మళ్ళీ వరద భయం

**ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఉప్పొంగిన శబరి, గోదావరి నదులు**

**జలదిగ్బంధంలో విలీన మండలాల గ్రామాలు**

**సుమారు 50 గ్రామాలకు పైగా నీట మునక**

**చింతూరు, వరరమాచంద్రపురంలకు నిలిచిన రాకపోకలు**



**చింతూరు, విశ్వంవాయిస్ న్యూస్ :**

గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గోదావరి శబరి నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. దీనితో చింతూరు మండలం అలాగే కూనవరం, యటపాక, వరరామచ్ంద్రపురం మండలాల్లో కొన్ని లోతట్టు గ్రామాలు వరద నీట మునిగాయి.గత నాలుగు రోజులుగా సోకిలేరు వాగు పొంగి ప్రవహిస్తుండటంతో చింతూరు వరారమాచంద్రపురం మండలాలకు రాకపోకలు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.వరద నీటి లో కొన్ని గ్రామాల ప్రజల్ని అధికారులు పునరావాస కేంద్రాలకు తరలించారు.నీట మునిగిన కొన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడతో అంధకారం లో ప్రజలు గడుపుతున్నారు.ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి నది భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహిస్తుండటంతో అధికారులు అప్రమత్తం అయ్యారు.చింతూరు ఐటీడీఏ కార్యాలయం లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసి అందరు అధికారులను సమన్వయం చేస్తున్నారు. అదే విధంగా విలీన మండలాల్లో ఉన్న నాలుగు మండలాలకు ఒక్కొక్క మండలానికి ఒక్కొక్క ఐఎఎస్ అధికారినీ ఆ మండ లానికి ప్రత్యేక అధికారులుగా కలెక్టర్ దినేష్ కుమార్ నియ మించి వరద బాధితులను అప్రమత్తం చేస్తున్నారు. పునరావాస కేంద్రాలకు తరలిన బాధితులకు నిత్యావసర వస్తువులు అందిస్తున్నారు. ఏది ఏమైనా విలీన మండలాల ప్రజలకు మాత్రం వర్షా కాలం రెండు నెలలు దినదిన గండంగా ఉంది.

# వాకర్స్ యోగా లాఫింగ్ క్లబ్‌చే ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

**వృద్ధులకు పించన్లు, విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** వాకర్స్ యోగా లాఫింగ్ క్లబ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఎస్.కె.వి.టి. డిగ్రీ కళాశాల ఆవరణలోని ఆనందా గార్డెన్స్ లో గురువారం ఉపా ధ్యాయ దినోత్సవ కార్యక్రమం అధ్యక్షుడు శనపతి సత్తిబాబు అధ్యక్షతన జరిగింది.ఉత్తమ ఉపాధ్యాయులు కాసా జయప్రద (రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్) దంపతులు,కొత్తపల్లి వీర్రాజు (రిటైర్డ్ ప్రిన్సిపల్),బొమ్మరాజు అనురాధ (రిటైర్డ్ లెక్చరర్) రాళ్ళబండి సత్యవాణి (రిటైర్డ్ టీచర్) లను క్లబ్ పూర్వ అధ్యక్షుడు సూరపురెడ్డి తాతారావు వేదిక మీదకు ఆహ్వా నించారు. ఉపాధ్యాయ దినోత్సవం గురించి కాసా జయప్రద, ఇతర ఉపాధ్యాయులు మాట్లాడుతూ కి.శే.సర్వేపల్లి రాధాకృష్ణన్ చేసిన సేవలను, కందుకూరి వీరేశలింగం పంతులు సంఘసంస్కరణల గురించి వివరిస్తూ సంస్థ చేస్తున్న సేవలను అభినందించారు.ఉత్తమ ఉపా ధ్యాయుల చేతుల మీదుగా ముగ్గురు పేద విద్యార్థులకు మొత్తం రూ.22,000, మరియు 80 మంది వృద్ధులకు ఒక్కొక్కరికి రూ.500 చొప్పున మొత్తం రూ. 40,000 పింఛన్లు గా పంపిణీ చేశారు.ముఖ్య అతిథులైన ఉత్తమ ఉపాధ్యాయులకు క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమం క్లబ్ వ్యవస్థాపకులు పామర్తి గోపాలరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.కార్యక్రమంలో భేరి రత్నాంబ పొట్లూరి రామబ్రహ్మం, గిసాల బాపూజీ, శీలం రామకృష్ణ,ఉప్పులూరి కాశీ విశ్వ నాథం, ఆదిరెడ్డి రామకృష్ణ, బొల్లా సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు. భేరి రత్నాంబ కుటుంబ సభ్యులు వృద్ధులకు అల్పాహారాన్ని,టీని అందించారు.

## డేవిడ్ మాష్టారుకి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు





**రంపచోడవరం, విశ్వం వాయిస్ న్యూస్ ప్రతినిధి :** వృత్తి పట్ల ఎంతో నిబద్ధతతో గత రెండు దశబ్దాలకు పైగా వందల మంది విద్యార్థినీ విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పించి నందుకుగాను, తన వద్ద చదువుకున్న పిల్లలను ఉత్తములుగా తీర్చిదిద్ది నందుకు ఈయన సేవలను ప్రభుత్వము వారు గుర్తించి అల్లూరి జిల్లా ఉత్తమ ఉపాద్యాయ అవార్డు అందించారు.ప్రతీ ఏటా సెప్టెంబర్ ఐదున డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గారి జన్మద నోత్సవం సందర్భంగా విద్యారంగంలో విశేష సేవలందించిన ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులకు అవార్డులు ఇచ్చి అభినం దించడం మామూలే.ఈ సందర్భంగా అల్లూరి జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్‌కుమార్ చేతులు మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ఈ ఉత్తమమైన అవార్డు అందుకున్నందుకు రంపచోడవరం మండల ప్రజ పరిషత్ ఆదర్శ ప్రాధమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.టాల్ స్టాయి మరియు సహోపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతూరు నందు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయుల అవతారం ఎత్తారు. ఎంతో ఉత్సహంగా పాఠాలు బోధించి ఉపాద్యాయులను సన్మా నించారు. ఈ సందర్భంగా విశిష్ట సేవలు అందించి జిల్లా ఉత్తమ ఉపాద్యాయులుగా ఎంపికయిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.బాలకృష్ణని మరియు పదవ తరగతిలో వందకు వంద (100/100) మార్కులు సాధించినందుకు గణితం మరియు సాంఘీక శాస్త్రం ఉపాధ్యాయులకు పాఠశాల సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్,పెంతమ్మ, నాగరాజు, సుజాత, సుబ్బయ్య, రాజు,రత్తయ్య,భద్రయ్య,ప్రసాద్ రావు,శ్రీనివాస్ రెడ్డి ,జయ,శ్రీరామ్, మహాలక్ష్మి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి నుంచి భక్తులకు అందుబాటులో గోవింద గిరిపై తిరుమల తిరుపతి లడ్డు ప్రసాదం

### నేడు లాంఛనంగా ప్రసాదం కౌంటర్‌ను ప్రారంభించిన ఎంఎల్ఏ శిరీష భాస్కర్



**రంపచోడవరం, విశ్వం వాయిస్ న్యూస్ ప్రతినిధి:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ఐ. పోలవరం గోవింద గిరిపై తిరుమల తిరుపతి దేవస్థానం వారు నిర్మించి నిర్వహిస్తున్న శ్రీవేంకటేశ్వరస్వామి దివ్య క్షేత్రంలో గురువారం ఉదయం 10 గంటలకు రంపచోడ వరం శాసన సభ్యురాలు మిరియాల శిరీషాదేవి చేతుల మీద గా తిరుమల తిరుపతి శ్రీవారి లడ్డూ ప్రసాదం విక్రయశాల ప్రారంభించారు. ముందుగా ఆలయఅధికారి నారాయణ రాజు ఆద్వర్యంలో వేదపండితులు సాయిరామశర్మఘనపాఠి, అర్చకస్వాములు గోవర్ధనం మణికంఠాచార్యులు వేధాశీర్వాధం అందించి ఎంఎల్ఏ కు స్వామీ వారి దర్శనం చేయించారు. ఈ సందర్భంగా ధర్మ ప్రచార భక్త మండలి సమన్వయ కర్త నల్లమిల్లి వేంకటరామారెడ్డి రెడ్డి మాట్లాడుతూ ఆలయ ప్రతిష్ఠ కాలం నుండి ఈ ప్రాంత భక్తులకుతిరుమలనుండి వచ్చే శ్రీవారి లడ్డు ప్రసాదం అందించ వలసిందిగా అడుగుచు న్నామని ఆలయఅధికారులు,ఉన్నతాదికారుల చొరవతో ఇక్కడకిప్రసాదం పంపించడం జరిగింది అని తమ కోరిక నెరవేరింది ప్రతి శనివారం భక్తులకు అందించే ఏర్పాట్లు చేసిన ఆలయ డిప్యూటీ వెంకటయ్య సూపరిండెంట్ మల్లికార్జున, ఆలయ అధికారి నారాయణ రాజు వార్లకు, ఆలయ సిబ్బందికి, ఆలయ ప్రారంభం నుంచి సేవలందిస్తున్న శ్రీవారి సేవకులకు, ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు, మరి ముఖ్యంగా తమ ఆహ్వానం మన్నించి లడ్డు విక్రయం ప్రారంభించిన శాసనసభ్యులు మిరియాల శిరీష దేవి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము అని అన్నారు.

# మహిళల అభివృద్ధికి స్వర్ణాంధ్ర కేంద్రం తోడ్పాటు అభినందనీయం

- స్త్రీ అలంకరణలో వస్త్రాధారణ ఎంతో ప్రాధాన్యం
- మహిళల మోడల్ దుస్తుల కోసం ట్రైలర్లకు డిమాండ్
- కుట్టు శిక్షణ ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు ఎక్కువ
- జీవి మాల్ మేనేజింగ్ డైరెక్టర్ దుర్గాప్రసాద్ ప్రశంసలు





**లాలాచెరువు, విశ్వం వాయిస్ న్యూస్:** నవీన సమాజంలో మహిళల వస్త్రధారణలో వస్తున్న మోడల్స్ నిరంతరము మారుతూ ఉంటాయని మహిళల దుస్తులు కుట్టే పనివారకు చాలా డిమాండ్ ఉందని జీవి మాల్ వస్త్ర సముదాయం మేనేజింగ్ డైరెక్టర్ ఏం.దుర్గాప్రసాద్ అన్నారు. గురువారం ఉదయం స్థానిక లాలాచెరువులోని స్వర్ణాంధ్ర ఉచిత కుట్టు శిక్షణా కేంద్రంలో జరిగిన 73వ బ్యాచ్ ముగింపు ఉత్సవంలో దుర్గాప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ నైపుణ్యం గల కుట్టుపని వారు లేకపోవడం వల్ల మహిళలకు సంబంధించిన అన్ని మోడల్ లు ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకున్నట్లు తెలిపారు. నైపుణ్యం గల పని వరకు వస్త్ర తయారీలో చాలా డిమాండ్ ఉందన్నారు. కొన్ని దుస్తులు తయారీ ఇంటి వద్ద తయారు చేసుకునే అవకాశం ఉండటం వల్ల మహిళలు కుట్టు శిక్షణ మగ్గం వర్క్ ద్వారా మంచి సంపాదన పొందవచ్చు అన్నారు. స్వర్ణాంధ్ర సేవా సంస్థ మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ మగ్గం వర్కులు నేర్పించడం వారిని ఉన్నతలుగా తీర్చిదిద్దడం అభినందనీయమని అన్నారు. నైపుణ్యం గల కుట్టు పనివారికి తమ సంస్థ ద్వారా ఉపాధి కల్పించడానికి సిద్ధంగా ఉన్నానని అందుకు స్వర్ణాంధ్ర ద్వారా వీరికి పని కల్పిస్తానన్నారు అలాగే స్వర్ణాంధ్ర సేవా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలకు తన వంతు సహాయం అందించడానికి కృషి చేస్తానన్నారు. ఈ సమావేశానికి స్వర్ణాంధ్ర సేవా సంస్థ నిర్వాహకులు లయన్ డాక్టర్. గుబ్బల రాంబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ మహిళలు కష్టపడి సంపాదించిన మొత్తాలు పొదుపు చేయడం వల్లే, కుటుంబాలు ఆర్థికంగా నిలబడగడు గుతున్నాయన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో భార్యాభర్తలిద్దరూ కష్టపడి సంపాదిస్తేనే కుటుంబం గౌరవంగా బ్రతికే వీలుందని అందరూ చేతి వృతులు నేర్చు కోవాలి అని ఆయన కోరారు. గత 26 సంవత్సరాలుగా పూర్వపు ఉభయగోదావరి జిల్లాలలోని సుమారు 19000 మందికి ఉచిత కుట్టు శిక్షణ, మగ్గం వర్క్, కంప్యూటర్లో శిక్షణ అందించామన్నారు.ఇంటిలో ఉండే మగ్గం, కుట్టు పని ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఎక్కువగా ఉందనీ రాంబాబు తెలిపారు. స్వర్ణాంధ్ర సేవా సమస్త ద్వారా అనేకమంది క్రాఫ్ట్ టీచర్లుగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నారని కొంతమంది స్వయం ఉపాధిని పొందుతున్నారని రాంబాబు తెలిపారు. శిక్షణ కాలములో ఉచితంగా మెటీరియల్ , మధ్యాహ్న భోజనంతో పాటు శిక్షణ అనంతరం ఉచితంగా సర్టిఫికెట్లు,జ్ఞాపికలు బహుకరిస్తున్నామ న్నారు. ఈ బ్యాచ్ లో మగ్గం, కుట్టు మిషను లో ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన పావని, సునాద, పార్వతీ రత్నం, విజయలక్ష్మి, బాల, సౌజన్య, రామలక్ష్మి, లావణ్య శ్యామల, వాణి ,అందుకున్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి గా హాజరైన దుర్గాప్రసాద్ ను దుస్సాలువతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కేంద్రం టీచర్ దివ్య, కుమారి, తది తరులు పాల్గొన్నారు. నూతన బ్యాచ్ శిక్షణ సెప్టెంబర్ ఐదు నుండి ప్రారంభమైందని సెప్టెంబర్ 11 వరకు అడ్మిషన్లు జరుగుతాయని రాంబాబు తెలిపారు. ఆసక్తి గల మహిళలు స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో స్వయంగా,లేదా ఫోన్ నంబర్ 9849847489 ద్వారా సంప్రదించాలని రాంబాబు కోరారు.

# సృష్టి గణపతి విగ్రహం ప్రతిష్ఠాపనతో ఉత్సవాలు

- కొలువుదీరనున్న 64రూపాల్లో గణపతులు
- ప్రతిరోజూ సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసాద వితరణ
- పుష్కరఘాట్‌లో రాజమహేంద్రవరం గణేష్ ఉత్సవ కమిటీ ఏర్పాట్లు పూర్తి
- కమిటీ ప్రతినిధులు జక్కంపూడి విజయలక్ష్మి, చల్లా శంకరరావు వెల్లడించారు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** గత 15ఏళు ్లగా స్థానిక పుష్కర్ ఘాట్ లో రాజమహేంద్రవరం గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ ఏడాది సృష్టి గణపతి విగ్రహం ప్రతిష్టించి ఉత్సవాలు ఘనంగా నిర్వహించ నున్నట్లు కమిటీ ప్రతినిధులు జక్కంపూడి విజయలక్ష్మి,చల్లా శంకరరావు వెల్లడించారు. స్వర్గీయ జక్కంపూడి రామ్మోహనరావు వ్యవస్థాప కులుగా ఆవిర్భవించిన రాజమహేంద్రవరం గణేష్ ఉత్సవ కమిటీకి పురప్రముఖులు, వదాన్యులు పార్టీలకతీతంగా అందరూ సహకరిస్తున్నారని తెలిపారు. పుష్కర్ ఘాట్ లో గురువారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ పెన్నులు, గాజులు, నాణాలు ,లడ్డూలు ఇలా ఒక్కో ఏడాది ఒక్కో విధంగా గణపతి ప్రతిష్ఠ చేసి ఉత్సవాలు చేసి, ఉత్సవాలు ముగిసాక వాటిని ప్రసాదంగా భక్తులకు అందించామని గుర్తుచేసారు.భారీ లడ్డూ గణపతి పెట్టినపుడు గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించిందన్నారు. ఈ ఏడాది సృష్టి గణపతి విగ్రహాన్ని 7వ తేదీ ఉదయం 9.54నిమిషాలకు ప్రతిష్టించి ఉత్సవాలు చేస్తామన్నారు. బ్రహ్మ వైవంతర పురాణంలో గల నాలుగు కాండలలో గణేష్ కాండ46 అధ్యాయాలలో 8వ అధ్యాయంలో సృష్టి గణపతి ఆవిర్భావం గురించి ఉందని విజయలక్ష్మి వివరించారు. కృష్ణ అంశతో సృష్టి గణపతి ఆవిర్భవించాడన్నారు. శైవ, వైష్ణవ, శాక్తేయం(శక్తి రూపమైన అమ్మవారు) ఈ మూడు అంశలతో ఉండేలా కృష్ణ రూపంతో పాటు అలాగే గణపతి సోదరుడు సుబ్రహ్మణ్య స్వామి రూపం కూడా ఉండేలా సృష్టి గణపతి విగ్రహాన్ని ప్రతిష్టిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రతిరోజూ పూజలతో పాటు సంస్కృతి ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. విష జ్వరాలు, ప్రకృతి వైపరీత్యాలు, వంటి వాటి నుంచి సృష్టి గణపతి ఆరాధన ద్వారా రక్షించబడాలని విజయలక్ష్మి ఆకాంక్షించారు. ఉత్సవాలకు సహకరిస్తున్న ప్రతిఒక్కరికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. చల్లా శంకరరావు మాట్లాడుతూ మనం ఏ కార్యక్రమం తలపెట్టినా, ఏ పూజ చేసినా ముందుగా గణపతినే ఆరాధిస్తామని, పూజల్లో గణపతికే అగ్ర తాంబూలం ఇస్తామని గుర్తుచేశారు.అటువంటి గణపతి నవరాత్రులను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అలాగే శ్రీ ధర్మశాస్త్రా ఆధ్యాత్మిక కేంద్రం (అయ్యప్ప ఆలయం) నుంచి ప్రతిరోజూ రెండు పూటలా ప్రసాద వితరణ చేయడానికి ఏర్పా ట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాకచర్ల కృష్ణ, అడపా అనిల్, శ్రీకన్య భాను, ఇసుకపల్లి శ్రీనివాస్, దూర్వాసుల సత్యనారాయణ ,వక్కపాటి మురళి, బర్ల సీతారత్నం, నిడిగట్ల బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

### మార్స్ కంప్యూటర్ ఆధ్వర్యంలో

# 1000 మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ




**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఏలేశ్వరం నగర పంచాయతీ బాలాజీ చౌక్ సెంటర్లో మార్స్ కంప్యూటర్ అధినేత అడపా దుర్గారావు ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సై రామలింగేశ్వరరావు, డిగ్రీ కాలేజ్ అధ్యాప కులు ప్రయాగమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా వినాయ క మట్టి ప్రతిమలు ఎస్సై ఎన్.రామలింగేశ్వరరావు చేతుల మీదుగా పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ముందుగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ గత 12 సంవత్సరాలుగా మార్స్ కంప్యూటర్స్ అధినేత అడపా దుర్గారావు ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేస్తూ పర్యావరణ పరిరక్షణ దిశగా పాటుపడుతున్న దుర్గారావుని అభినందించారు.ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను పూజించాలని సూచించారు. మార్స్ కంప్యూటర్స్ అడపా దుర్గారావు మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా మా సహచరుల సహకారంతో పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు చైతన్యం కల్పించే విధంగా మాస్ కంప్యూటర్స్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోరాడ రాజు, దాడిశెట్టి వీరబాబు,ఎండి అధికార్,సోర్నంపూడి శ్రీను, శిడగం మాధవ,డిగ్రీ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### ఆదిత్య నాగేశ్వరరావుకు

## కందుకూరి నివాసంలో ఘనంగా సత్కారం..



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక కందుకూరి వీరేశలింగం పంతులు ప్రాంగణంలో , నల్లమిల్లి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టినరోజు మరియు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆదిత్య మేనేజ్మెంట్ లెక్చరర్,ఆదిత్య ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ , మరియు యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ డాక్టర్ జి .వి .ఎస్ నాగేశ్వరరావును ఉత్తమ ఉపాధ్యాయుని గా శ్లాఘించుతూ ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎన్. వీరన్నచౌదరి (బి.జె.పి) కె .వీరభద్రరావు (ఆర్.ఎస్.ఎస్),కె .తిమ్మరాజు అసిస్టెంట్ డైరెక్టర్,నల్లమిల్లి సుబ్బారావు ,విశ్రాంత మేజర్ మృణాళిని తదితరులు వారి సేవలను అనేక విధాల ప్రస్తుతించి కొనియాడారు. అంత ఘన సత్కారం పొందిన డాక్టర్ జి వి ఎస్ నాగేశ్వరరావును డైరెక్టర్ ఎస్పీ. గంగిరెడ్డి, ప్రిన్సిపాల్స్ సిహెచ్ ఫణి కుమార్, ఎస్.కె.ఎన్.రెహమాన్ , డి రామకృష్ణ,చంద్రశేఖర్ మేనేజ్మెంట్ సిబ్బంది సుబ్బారావు,అనిల్, భాస్కర్ తదితరులు అభినందిం చారు. నాలుగు కళాశాలల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది ఉత్తమ ఉపాధ్యాయునిగా ప్రజా సేవకునిగా, రక్తదాతగా ,అందరికీ సహకరించే అందరివానిగా ఈ సత్కారానికి అర్హులని తమ శుభాభినందనలు తెలియజేశారు.

## ఉపాధ్యాయులు కనిపించే దైవాలు : ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

- ఘనంగా గ్రేస్ డిగ్రీ కళాశాలలో గురుపూజోత్సవ వేడుకలు
- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు





**పి.గన్నవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉపాధ్యాయులు కనిపించే దైవాలు అని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. ఆయన పి. గన్నవరంలోని గ్రేస్ కళాశాల వద్ద నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో పాల్గొని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, కళాశాల వ్యవస్థాప కులు ఎనర్జీ ప్రసాద్ దంపతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు జ్ఞానాన్ని, విద్యను నేర్పి వారిని ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లే ఉపాధ్యాయ వృత్తి సమాజంలో గౌరవప్రదమైనదని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ పివిఆర్ నాయుడు, సెక్రెటరీ శ్రీ చరణ్, అధ్యాపకులు ఎమ్మెల్యేను సత్కరించారు. అదేవిధంగా ప్రిన్సిపల్ నాయుడు, సెక్రటరీ శ్రీ చరణ్ దంపతులను ఎమ్మెల్యే సత్కరించారు. గురుపూజోత్సవ వేడుకలను పురస్కరించుకుని విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకు న్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపిపి గనిశెట్టి నాగలక్ష్మి, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శిరిగినీడి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వాసంశెట్టి కుమార్, ఎంపీటీసీ సమైక్ అధ్యక్షులు ఆదిమూలం సూర్యనారాయణ. షేక్ దొరబాబు. న్యూ జెరూసలేం మినిస్ట్రీస్ అధినేత పాస్టర్ డానియల్, స్థానిక నాయకులు చెరుకూరి గోపాలకృష్ణ, యర్రంశెట్టి సాయిబాబు, తోలేటి సత్తిబాబు, అడబాల తాతకాపు, యల్లమిల్లి కృష్ణవేణి చిట్టిబాబు, సంసాని పెద్దిరాజు, బండి మహాలక్ష్మి, యర్రంశెట్టి తాతకాపు, గిడ్డి ఆనంద్. చిల్లే రమేష్. కొమ్ముల శ్రీనివాస్, దైవాల రాంబాబు, కర్రీ బాబురావు, కోట రాజేంద్రప్రసాద్, కళాశాల అధ్యాపకుల బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## వాట్సాప్ కాల్ ద్వారా మోసాలకు గురి కాకుండా కాపాడుకోవాలి

### రావులపాలెం పట్టణ ప్రజలకు విజ్ఞప్తి



**కొత్తపేట రావులపాలెం విశ్వం వాయిస్ న్యూస్:** గుర్తు తెలియని వ్యక్తులు మీకు వాట్సాప్ కాల్ చేసి మనీ లాండరింగ్ కేసులో మీరు కూడా ఇన్వాల్వ్ అయి ఉన్నారని డబ్బు చెల్లించినట్లయితే ఈ కేసు నుంచి మీరు తప్పించబడతారని మిమ్మల్ని మోసం చేస్తూ మీ వద్ద డబ్బులు కాజేస్తున్నారు. కావున ఇటువంటి మోసాలకు గురి కావద్దని రావులపాలెం టౌన్ సిఐ జేమ్స్ రత్న ప్రసాద్ ప్రజలను కోరుచున్నారు కావున ఈ విషయమై అందరూ జాగ్రత్త వహించి.వాట్సాప్ కాల్ ద్వారా మోసాలకు గురి కాకుండా కాపాడుకోవాల్సిందిగా రావులపాలెం పోలీసు వారు తెలియజేయడమైనది.

## ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**ప్రత్తిపాడు, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రత్తిపాడు మండలం ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయ ఆవరణలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనదని, ఒక ఉపాధ్యాయుడు విద్యార్థి జీవితానికి వెలుగునిస్తాడని శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా చైర్మన్ శ్రీ ప్రతిభ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ దాసం వరలక్ష్మి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రతిభ విద్యాలయ చిన్నారులు తమకి విద్యాబుద్ధులు నేర్పించే ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి విందు భోజనం ఏర్పాటుచేశారు. ప్రవల్లిక, ఐశ్వర్య, కావ్య, అపర్ణలు చేసిన యాంకరింగ్ పలువురుని ఆకట్టుకోగా చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు చక్కగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఏవో పి. నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు దాసం సత్యనారాయణ, ఉపాధ్యాయిని ఉపాద్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాలినడకన స్కూల్‌కి వెళ్లే విద్యార్థికి ఎన్ఆర్ఐ మహేష్ సైకిల్ సహాయం




**రాజోలు, విశ్వం వాయిస్ న్యూస్:** రాజోలు నియోజకవర్గం సఖినేటిపల్లి మండలం అంతర్వేది పాలెం జెడ్పిఎచ్ హైస్కూల్లో అరువ తరగతి చదువుతున్న పిల్లి వెంకట సత్యనారాయణ కాలినడకన స్కూల్ కి వస్తున్నాడని ఎన్ఆర్ఐ మహేష్ దృష్టికి తీసుకురాగా, వెంటనే ఆయన స్పందించి మాస్టారు ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐ మహేష్ పుట్టినరోజు సందర్భంగా ఆర్థిక సాయంగా సైకిల్ అందించడం జరిగింది. ఈసందర్భంగా పలువురు అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ మండల యూత్ అధ్యక్షులు నల్లి సుధీర్, విద్యార్థి సంఘాల ముఖ్య సలహాదారుడు తాడి సహదేవ్, జె సుగుణ, ఎన్. జాషువా, పి. కృష్ణ, జి. సామ్యూల్ రాజు, యువరాజ్, ప్రశాంత్, ప్రసాద్, పాల్గొన్నారు.

## వరద బాధితులకు న్యాయవాది ఆదిలక్ష్మి వితరణ

- విజయవాడలో మారుమూల బాధితులకు సహాయం అందేలా చూడాలని సూచన





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** విజయవాడ వరద బాధితులకు రాజమండ్రికి చెందిన న్యాయవాది ఆదిలక్ష్మి పాలు బిస్కెట్లు, స్నాక్స్, చీరలు తీసుకొని వెళ్లి తానే స్వయంగా ఆమె పంపిణీ చేశారు. వర్షం పడుతున్న కూడ బయలుదేరి వెళ్లి, విజయవాడ గవర్నరుపేట, జక్కంపూడి జంక్షన్, సింగ్ నగర్, బి ఆర్ టి ఎస్ ప్రాదేశాలలో బాధితులకు అందజేశారు. అలాగే తాడేపల్లిగూడెం లయన్స్ క్లబ్ కృష్ణవేణి, స్త్రీ, ప్రసూతి ఆసుపత్రి ప్రముఖ డాక్టర్. రమాదేవి, పేరిచెర్ల ఫౌండేషన్ మురళీ కృష్ణం రాజు వాటర్ బాటిలిస్, బిస్కెట్లు అందజేసారు. అక్కడ అందినవారికే అవసరాలు అందుతున్నాయి కాని, మారుమూల ఉన్నవారికి సరిగ్గ ఏమి అందక, ప్రజలు చాల ఇబ్బందులు పడుతున్నారని, సహాయం చేయడానికి ఆహారం అందించటానికి చాలా మంది స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నా, సక్రమంగా నిస్సహాయులకు అందక, తిండి దొరకక ఇప్పుడు ఎంతో ఇబ్బంది పడుతున్నారో అంతకు మించి తిండి వృధా అవుతోందని ఆమె పేర్కొన్నారు. ఎక్కడ అవసరమో అక్కడ సక్రమంగా అందేలా ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు.

## ఉచితంగా డీఎస్సీ, టెట్ మెటీరియల్ అందజేత



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** రంపచోడవరం, చింతూరు డివిజన్‌లలో టెట్ కం డీఎస్సీకి సిద్ధమవుతున్న అభ్యర్థులకు తమ విజయం సాధించేటందుకు కోచింగ్ సెంటర్ల అధినేత, ఎమ్మెల్సీ, కె ఎస్ లక్ష్మణరావు గారిచే తయారు చేయబడిన టెట్ కం డీఎస్సీ మెటీరియల్ను ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఉచితంగా రంపచోడవరం, చింతూరు డివిజన్ మండలాల డీఎస్సీకి సిద్ధమవుతున్న అభ్యర్థులకు అందిస్తామని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పులి సంతోష్ అన్నారు, గురువారం నాడు చింతూరులో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పులి సంతోష్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని ఎంతోమంది గిరిజన, గిరిజనేతర మధ్యతరగతి నిరుద్యోగులు డీఎస్సీ కోసం గత పదేళ్లుగా ఎదురు చూశారని గత ప్రభుత్వం ఎన్నికల హామీని నీరుగార్చిందని కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానంలో డీఎస్సీ ప్రకటన చేసి మళ్లీ కొంతకాలానికి వాయిదా వేసింది అని ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు కోచింగ్ సెంటర్లకు వెళ్లి వేల రూపాయలు చెల్లించి నెలల సమయం వెచ్చించి కోచింగ్ తీసుకునే స్తోమత లేని రంపచోడవరం మరియు చింతూరు డివిజన్ల నిరుద్యోగ యువతకు ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు గారి కోచింగ్ సెంటర్లో రూపొందించిన అద్భుతమైన మెటీరియల్ను ఉచితంగా అందిస్తామని ఈ సదుపాయాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ క్రింది తెలుపబడిన నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ పేర్లను నమోదుటెట్ డీఎస్సీ అభ్యర్థులకు ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో అల్లూరి జిల్లా రంప చోడవరం చింతూరు డివిజన్ విలీన మండలాల ఏజెన్సీ నిరుద్యోగ గిరిజన యువతీ యువకులకు గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఈ అవకాశం సెప్టెంబర్ 10వ తేదీ నాటికీ పేర్లు నమోదు చేసుకున్న వారికి మాత్రమే సంప్రదించవలసిన నంబర్లు. పులి. సంతోష్ జిల్లా ప్రధాన కార్యదర్శి 9849029243 ఈతపల్లి. సిరిమల్లి రెడ్డి జిల్లా అధ్యక్షులు 6304642284 కాక. అర్జున్ రాష్ట్ర కమిటీ సభ్యులు 8106633437 సీసం. సురేష్ జిల్లా నాయకులు 9052642002 లోత రామారావు రాష్ట్ర అధ్యక్షులు 9493838160, 8333862422 , ఈ నెల పదో తారీకు అనంతరం తేదీని ప్రకటించి అందరికీ చింతూరు కేంద్రంగా ఉచితంగా అందించబడుతుందని ఈ అవకాశాన్ని నిరుద్యోగవత ఉపయోగించుకునేలా గిరిజన సంఘం కార్యకర్తలు గ్రామాలలో తీసుకువెళ్లి ప్రతి ఒక్కరిని డీఎస్సీ మెటీరియల్ అందించేటందుకు కృషి చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సీసం సురేష్, పోడియం లక్ష్మణ్, వీరబోయిన దిలీప్, పాండు నాగార్జున తదితరులు పాల్గొన్నారు

## సమాజానికి దిక్సూచి ఉపాధ్యాయులే...

### ఆపిల్ ప్లేస్కూలులో ఘనంగా టీచర్స్ డే...





**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** సమాజానికి ఉపాధ్యాయులే దిక్సూచి అని మండపేట ఆపిల్ ప్లే స్కూల్ కరస్పాండెంట్ బలుసుప్రజ్ఞ పేర్కొన్నారు. మండపేట బ్యాంక్ కాలని లోని ఆపిల్ ప్లే స్కూల్ లో టీచర్స్ డే చిన్నారుల మనసులను హత్తుకునేలా గురువారం నిర్వహించారు. ఉపాధ్యాయినిలు స్టూడెంట్స్‌గా నటిస్తూ చేసిన రూపకం ఆకట్టుకుంది. విద్యార్థులకు ఉపాధ్యాయుల విలువను తెలియచెప్పేలా, భావితరాల్ని మలిచే మహత్తర వ్యక్తులుగా, గురు స్థానాన్ని ఉన్నతంగా చూపించిన విధానం విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకుంది తొలుత స్కూల్ కరస్పాండెంట్ బలుసు ప్రజ్ఞ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉపాధ్యాయినిలు అనిత, లౌషిక, సుప్రియ, హారిక, దేవకుమారి లను ప్రజ్ఞ మెమెంటో అందజేసి ఘనంగా సత్కరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి భవిష్యత్తులో సమాజానికి ఎంతో ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహిస్తా రన్నారు. తొలి అడుగు ఉపాధ్యాయులు వేయించి వారికి మంచి విద్యాబుద్ధులు అందిస్తారన్నారు. దేశానికి ఎందరో శాస్త్రవేత్తలను అందజేసిన ఘనత కేవలం ఉపాధ్యాయులకు దక్కుతుందన్నారు. సమాజంలో ఉన్న వివిధ వృత్తుల్లో స్థిరపడిన వారంతా తమ గురువులను గుర్తు చేసుకుని వారిని సత్కరించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఆపిల్ స్కూల్లోని చిన్నారులకు ఉపాధ్యాయుల ప్రాధాన్యతను తెలియజేస్తూ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో స్కూల్ వ్యవస్థాపకులు గన్ని రంగారావు మాస్టారు పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయంలో సదస్యత అభియాన్





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమండ్రి జిల్లా బిజెపి అధ్యక్షులు బొమ్మల దత్తు ఆధ్వర్యంలో బిజెపి రాజమండ్రి జిల్లా సదస్యత అభియాన్ గురువారం ఉదయం స్థానిక క్వారీ సెంటర్ జిల్లా బిజెపి కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీకి జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని మార్గదర్శనం చేశారు. సోము వీర్రాజు మాట్లాడుతూ కార్యకర్తలు సభ్యత్వ నమోదు ప్రక్రియలో ఎటువంటి విధి నిర్వహణ చేయాలి అనేదానిమీద సోము వీర్రాజు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సభ్యత్వాలు నమోదు విషయంలో ప్రతీ కార్యకర్త ఒక యజ్ఞం లా పనిచేయాలని, అలాగే క్రియాశీలక సభ్యత్వాలు కూడా పూర్తి చేయాలని, గ్రామాల్లో, పట్టణాల్లో, ప్రతి ఇంటింటికి వెళ్లి సభ్యత్వం నమోదు చేయడానికి ముందుకు రావాలని, చాలా గ్రామాల్లో మహిళలు బిజెపి సభ్యత్వ నమోదు కొరకు ముందుకు రావడానికి సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా నల్లమిల్లి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రేలంగి శ్రీదేవి, అడబాల రామకృష్ణ, పరిమి రాధాకృష్ణ , రొంగల గోపి కురగంటి సతీష్, నర్సపల్లి హారిక ,యెనుముల రంగారావు ( రంగబాబు), బూర రామచంద్రరావు, ఆకుల శ్రీధర్, పన్నాల లక్ష్మీ సంతోష్ , గుర్రాల వెంకట్రావు ,బేతిరెడ్డి ఆదిత్య, కాలెపు సత్య సాయిరాం, వీర వీరాంజ నేయులు ,రజిని ,నీరుకొండ వీరన్న చౌదరి, మాట్ల ఆంజనేయులు, బండి సత్యనారాయణ, కొయ్య వెంకటలక్ష్మి, గీతామాలక్ష్మి, చింతపల్లి సతీష్ కుమార్, జిల్లా కన్వీనర్లు, కో కన్వీనర్లు, మండల అధ్యక్షులు, మండల ఇన్చార్జులు, శక్తి కేంద్ర ప్రముఖులు, సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు. సామూహికంగా సభ్యత్వాలు తీసుకున్నారు.

## దోమల ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- అంబేద్కర్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బొడేటి అశోక్‌కుమార్




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రస్తుతం వర్షాకాలం లో ప్రజలందరూ ఆరోగ్య విషయంలో అప్రమత్తంగా ఉండాలని అంబేద్కర్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బొడేటి అశోక్ కుమార్ పేర్కొన్నారు. ఫీవర్ సర్వే లో భాగంగా గురువారం రాజమహేంద్రవరం అంబేద్కర్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలో ఉన్న బ్రాడీపేట, 30 సచివాలయాల పరిధిలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బొడేటి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ దోమల నివారణకు ఇంటిలోపల బయట ఆవరణలోను నీటి నిల్వలు ఉంచకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వర్షాకాలం సీజన్లో ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉంటూ వ్యాధులకు గురికాకుండా పరిసరాలను పరిశుభ్రముగా ఉంచుకోవాలన్నారు. దోమల కారణంగా మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులకు ప్రబలకుండా ఇంటి పరిసర వాతావరణంలో నీటి నిల్వలో లేకుండా జాగ్రత్త పడాలన్నారు. ప్రజలందరూ కాచి చల్లార్చిన నీటిని, వేడిగా ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవాలని కోరారు. ఎవరైనా జ్వరం లక్షణాలతో కూడిన అనారోగ్యానికి గురైతే వెంటనే సమీపంలో పీహెచ్ సీ వైద్య సిబ్బందిని సంప్రదించి అవసరమైన వైద్య పరీక్షలను ఉచితంగా చేయించుకోవాలని అన్నారు. మెడికల్ క్యాంపుకు వచ్చిన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ వి, ఎం.ఎస్.ఎస్. కుమారి, ఏ.ఎన్.ఎం ఎం దుర్గా, ఆశా వర్కర్ విహెచ్ శేషారత్నం తదితరులు పాల్గొన్నారు.

## భారతరత్న టెంపుల్ టౌన్ అవార్డు ఆర్డర్ ఆఫ్ మెరిట్ అవార్డు అందుకున్న సర్వేపల్లి రాధాకృష్ణ

### విద్యా బాల మందిర్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** విశ్వం వాయిస్ న్యూస్. డా. బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం కొత్తపేట విద్యా బాల మందిర్ హైస్కూల్ లో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా చిత్రపటానికి కరస్పాండెంట్ అనురాధ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ రాధాకృష్ణ తమిళనాడు రాష్ట్రంలో తిరుత్తణి లో 1888 సెప్టెంబర్ 5 వ తేదీన జన్మించారు. మద్రాసు క్రిస్టియన్ కళాశాలలో చదివారు. ఈయన 1952లో భారతదేశానికి మొదటి ఉప రాష్ట్రపతిగా 1962లో రాష్ట్రపతిగా పదవులు నిర్వహించారు. విద్యార్థుల్లో అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని అందించేవాడు ఉత్తమ ఉపాధ్యాయుడు అని అన్నారు మనం అజ్ఞానాన్ని తెలుసుకోవడమే విజ్ఞానం అని అన్నారు. ఈయనకు భారతరత్న టెంపుల్ టౌన్ అవార్డు ఆర్డర్ ఆఫ్ మెరిట్ అవార్డు ఇచ్చారు. ఉపాధ్యాయులు నిరంతరం విద్యార్థి గా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం, బాబ్జీ, శ్రీనివాస ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గణేష్ పందిళ్ల వద్ద సిసి కెమెరాలు తప్పనిసరి

### సిఐ కె.అశోక్‌కుమార్



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్:** రామచంద్రపురం నియోజకవర్గంలో వినాయకుడుని నిలబెట్టేవారు పోలీస్ పర్మిషన్ తప్పనిసరిగా తీసుకోవాలని సిఐ కె.అశోక్ కుమార్ అన్నారు. అంతేకాకుండా వినాయక చవితి పందిళ్ల వద్ద విధిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని రామచంద్రపురం సిఐ కె. అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కరెంట్ కనెక్షన్ కోసం డిడి లు తీసుకోవాలన్నారు. మండపాలతో రోడ్డు మొత్తం బ్లాక్ చేయొదని, కనీసం టూ వీలర్ వెళ్లేందుకైనా దారి ఇవ్వాలని తెలియజేసారు. డీజేలకు తప్పనిసరిగా అనుమతి లేదన్నారు. రాత్రి 10 దాటిన తర్వాత మైక్లు ఆపివేయాలని అన్నారు. ఫైర్ సేఫ్టీ తప్పక పాటించాలని, శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని సిఐ అశోక్ కుమార్ సూచించారు.

### ఎపి ఎస్సి, ఎస్టి హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తగరం సురేష్‌బాబు నియామకం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఎస్సి, ఎస్టి హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర వర్కింగ్ ప్రెశిడెంట్ గా తగరం సురేష్ బాబు ను నియమిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఎస్.సి., ఎస్.టి. హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర అధ్యక్షుడు బుల్లా రాజారావు తెలిపారు. బుధవారం మంగళగిరి లోని ఆంధ్రప్రదేశ్ హక్కుల పరిరక్షణ మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం కు చెందిన తగరం సురేష్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తగరం సురేష్ కేంద్రం నుంచి వచ్చే ఎస్సీ ఎస్టీల సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీల అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. తనపై రాష్ట్ర ప్రెసిడెంట్ బుల్లా రాజారావు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పేర్కొన్నారు.

## విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే...

**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం గోడితిప్ప ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఎస్ఎంసి చైర్మన్ కొల్లు వేణుగోపాల్ అధ్యక్షతన కో అప్టేట్ సభ్యులు, ఎస్ఎంసి సభ్యులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా జరిగింది. మొదటగా ఉపాధ్యాయులచే కేక్ కట్ చేయించి ప్రతి ఒక్క ఉపాధ్యాయుడుని దుస్సాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కోఆపరేటివ్ సభ్యులు అడ్వకేట్ కొల్లు త్రినాథ్ వర్మ మాట్లాడుతూ ఈ స్కూల్ మౌలిక సదుపాయాల కల్పనకు తమ వంతు కృషి చేస్తానని, ప్రతి ఒక్క విద్యార్థి సర్వేపల్లి రాధాకృష్ణ ని ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్యాల నరసింహారావు, ఉపాధ్యాయులు బసవ శేషాంబ, మోసుగంటి శ్రీ లక్ష్మీ ప్రసన్న, సాల్మన్ రాజు, లోకేశ్వరరావు, ఎస్ఎంసి వైస్ చైర్మన్ శ్రీమతి యర్రంశెట్టి దుర్గా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## సభ్యత్వ నమోదుపై
# దృష్టిసారించిన బి.జె.పి



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా భారతీయ జనతా పార్టీ ఆఫీసులో జిల్లా భారతీయ మహిళామోర్చా పార్టీ అధ్యక్షురాలు పురేందేశ్వరి ఆదేశానుసారము మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిర్మలా కిషోర్ దిశ నిర్దేశంతో మహిళా మోర్చా అధ్యక్షులు చిలకమర్రి కస్తూరి ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంనకు ముఖ్య అతిథిగా మహిళ మోర్చా జోనల్ ఇంచార్జ్ ఉమామహేశ్వరిని గౌరవించడం జరిగింది. ఈ సమావేశంలో మాట్లాడుతూ ప్రతీ మహిళా సభ్యత్వం ఎక్కువగా నమోదు చేయంచాలి అని కోరారు. బిజెపి జిల్లా సభ్యత్వ నమోదు కన్వీనర్ పాలూరి సత్యానందం మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు 200 సభ్యత్వాలు నమోదు చేయంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి మోక వెంకట సుబ్బారావు జిల్లా బిజెపి కన్వీనర్ బాబీ మాస్టర్ మహిళా మోర్చా రాష్ట్ర ఇన్చార్జ ఆకుమర్తి బేబీ రాణి , మహిళా మోర్చా స్పెషల్ ఇన్విటర్ యనమదల రాజ్యలక్ష్మి , నారీశక్తి కన్వీనర్ చిట్టూరి రాజేశ్వరి , మహిళా మోర్చా జనరల్ సెక్రెటరీ మోకా ఆదిలక్ష్మి , మహిళా మోర్చా వైస్ ప్రెసిడెంట్ వీర వెంకట లక్ష్మీ ,మహిళా మోర్చా వైస్ ప్రెసిడెంట్ ఎన్ సీతామాలక్ష్మి , మహిళా మోర్చా జనరల్ సెక్రెటరీ దొంగ భవాని, కార్యవర్గ సభ్యులు డి నాగజ్యోతి వై శకుంతల పి.శాంతశ్రీ సోషల్ మీడియాకి కన్వీనర్ దేవాదులు సత్యవాణి, వెంకటేశ్వర్లు జిల్లా సభ్యతసహా ప్రముఖ కేఅనంతలక్ష్మి ,ఏ మరియమ్మ, కార్యవర్గ సభ్యులు కే సత్యవతి మొదలైన వాళ్ళు అందరూ పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అందరికీ ధన్య వాదాలు తెలిపిన మహిళా మోర్చా అధ్యక్షురాలు చిలకమర్రి కస్తూరి.

## పిఎం జన్‌మాన్ సద్వినియోగం చేసుకోండి

### ఎంపిడిఓ కృష్ణ మోహన్





**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలంలోని బెండ మూరు లంక గ్రామంలో గురువారం సాయంత్రం ప్రధాన మంత్రి జన జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ పథకం ద్వారా షెడ్యూల్డ్ తెగలు లో అత్యంత వెనుకబడిన చెంచుల అభివృద్ధికి గల అవకాశాలు వివరించడం జరిగింది. గ్రామ సర్పంచ్ బర్రె సీతా రత్నం అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ మాట్లాడుతూ గ్రామంలోని 17 చెంచు కుటుంబాలకు ఈ పథకం ద్వారా పక్కా గృహాలు, వాటర్ ట్యాప్స్, మరుగు దొడ్లు, గ్యాస్ కనెక్షన్లు, విద్యుత్ కనెక్షన్, వారి ప్రాంతానికి సీసీ రోడ్ వంటివి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ వర్గం వారు కుల ధ్రువీకరణ పత్రాలు పొందడంలో పడుతున్న ఇబ్బందులు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళే ప్రయత్నం చేస్తానని తహసీల్దార్ వి వి ఎల్ నరసింహ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ముత్యాల రామకృష్ణ ,మండల కో ఆప్షన్ సభ్యులు పల్లి జేమ్స్ రాజు ,స్థానిక నాయకులు యాళ్ల భాస్కర వెంకట తమ్మయ్య నాయుడు , పినిశెట్టి శ్యామల రావు , గుర్రం శ్రీనివాసరావు ,ఎంపీడీఓ బి కృష్ణ మోహన్ , తహసీల్దార్ వి వి ఎల్ నరసింహారావు ,ఏ ఈ లు సంపన్ , స్వామి,శ్రీనివాస్ , ట్రైబల్ వెల్ఫేర్ శాఖకు చెందిన కుడుపూడి మహేష్, ఎం ఈ ఓ కిరణ్ బాబు, ఏ ఒ సత్యనారాయణ, ఈఓ ఆర్డీ సత్యనారాయణ , కార్యదర్శి చిక్కం శ్రీను వివిధశాఖల అధికారులు , సచివాలయసిబ్బంది మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విఎస్‌ఎమ్ కాలేజీలో సర్వేపల్లి జయంతి



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్:** రామచంద్రపురం లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా వాసంశెట్టి సుభాష్ ఫ్రీ మెగా టెట్ మరియు డిఎస్సి కోచింగ్ సెంటర్ నందు టీమ్ సుభాష్ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సైకాలజిస్ట్ అండ్ లైఫ్ స్కిల్స్ కోచ్ అశ్లేష డా.సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ప్రైవేట్ విద్యా సంస్థలకు చెందిన ఉత్తమ ఉపాధ్యాయులుగా పలువురిని గుర్తించి వాసంశెట్టి సత్యం మరియు డాక్టర్ ఈ.అశ్లేష చేతుల మీదుగా సన్మానించారు. ఈకార్యక్రమానికి ప్రముఖ విఎస్ఎమ్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ప్రిన్సిపాల్ కె.బాలాజీ మరియు డిగ్రీ కళాశాలకు చెందిన అన్సారీ పాల్గొన్నారు.

## పర్యావరణానికి మేలు చేసే
# వినాయక విగ్రహాల ఏర్పాటుకు యువత చొరవ చూపాలి

### సిపిఐ ఎంఎల్ పార్టీ పలివెల వీరబాబు



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల కేంద్రం జిల్లా సిపిఐ ఎంపార్టీ కార్యాలయం నందు రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలివెల వీరబాబు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా యువత గణేష్ నిమజ్జన సమయం లో అధికారులు ఆదేశించిన నియమ నిబంధనలు తీసుకోవలసిన జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించవలసిన అవసరం ఉందని అన్నారు. సంవత్సరానికి ఒక్కసారి వచ్చే గణేష్ చతుర్థి ని, 11 రోజుల వేడుకగా నిర్వహించే నేపథ్యంలో ఈ పదకొండు రోజుల గణేష్ చతుర్థిలో, నిమజ్జనాన్ని వివిధ రకరకాల కాలానుసారంగా ఒకటిన్నర రోజులు,ఐదురోజులు,ఏడు రోజులు లేదా పదకొండు రోజులుగా నిర్వహిస్తారని హిందువులు ఈ పదకొండు రోజులు ఆనందంతో సంబరాలు చేస్తూ ఆనందంతో నిర్వహించే ఈ వేడుకలలో భాగంగా నిమజ్జన సమయంలో పోలీస్ వారి నిబంధనలు నిమజ్జన సమయంలో అధికారులు ఇచ్చిన నియమ నిబంధనలను ప్రతిఒక్కరూ పాటించాలన్నారు. వినాయకుడి నిమజ్జనానికి ఊరేగింపు సమయంలో యువత మద్యం మత్తులో రోడ్లపైన డ్యాన్సులు చేస్తూ పలు ప్రమాదాలకు,అనారోగ్యాలకు గురైన సందర్భాలు లేకపోలేదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వినాయక చవితి సంబరాలను పురస్కరించుకుని గ్రామ గ్రామాన కల్తీ నాటు సార విచ్చలవిడిగా అమ్మకాలు సాగుతున్నాయని దాంతో ఎంతోమంది అనారోగ్యం బారిన పడుతున్నారని కూటమి ప్రభుత్వం స్పందించి నాటుసార కట్టటికి పూర్తి స్థాయిలో తగిన చర్యలు చేపట్టాల్సిన బాధ్యత ఉందని ఈ సందర్భంగా నేటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నానని పలివెల అన్నారు. పిల్లలు ఊరేగింపుల్లో మరియు నిమజ్జనం సమయంలో గోదావరి సమీప ప్రాంతాలకు వెళ్లకుండా తల్లిదండ్రులు బాధ్యత వహించవలసిన అవసరం ఉందని అన్నారు. ఊరేగింపులో బహిరంగమైన ప్రదేశంలో బాణాసంచా కాల్చేటప్పుడు యువత మద్యం మత్తులో ఉండటంతో ఎన్నో ప్రమాదాలు జరిగిన సందర్భాలు ఉన్నాయన్నారు. బాణసంచా కాల్చడమనేది ఆనందానికినికి,ఉత్సాహానికి ప్రతీకలయినా ప్రమాదం ఏర్పడినప్పుడు తనను నమ్ముకున్న కుటుంబానికి ఇబ్బందులు తప్పడం లేదన్నారు. రాష్ట్ర ప్రజలు పర్యావరణానికి మేలు చేసేటువంటి, వినాయక చతుర్థిని జరపటానికి అధికారులకు సహకరించాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రమాదకరమైన స్థాయిలో కాలుష్యం రోజురోజుకీ పెరుగుతున్నందున చిన్న విగ్రహాలను మాత్రమే కొనుగోలు చెయ్యాలని గణేష్ విగ్రహాలు చిన్నవైనా, పెద్దవైనా అందరికీ సమానంగా ఆశీర్వాదాలను ఆ భగవంతుడు ఇస్తాడని అన్నారు.

దేశవ్యాప్తంగా అందరూ ఉత్సాహంతో మరియు భక్తితో పూజించే ఈ మాసంలో జరుపుకునే గణేష్ చతుర్థి భారతదేశంలోని వీధుల్లో మండపాలు ఏర్పాటు చేసి గణపతిని పూజిస్తారని తొమ్మిది రోజులు పూజలు అందుకున్న గణపతిని అనంత చతుర్దశి నాడు 10 రోజుల తర్వాత నీటిలో నిమజ్జనం చేయడం సాంప్రదాయంగా వస్తుందని అన్నారు. గణపతి బప్పా కుడుములు, ఉండ్రాళ్ల ప్రేమికుడిగా ప్రసిద్ధని భక్తులు వినాయకుడికి రకరకాల పదార్థాలను నైవేద్యంగా సమర్పిస్తారని అయితే బోజ్జ గణపయ్య నైవేద్యానికి సంబంధించిన ప్రాథమిక పదార్థాలు కొబ్బరి, బెల్లం,డ్రై ఫ్రూట్స్, అరటిపండ్లు,పులిహోర, బొబ్బట్లు, పోలీ, కొబ్బరి అన్నం, లడ్డూ, రవ్వ పొంగలి, పాయసం సహా అనేక ఇతర ఆహార పదార్థాలను పది రోజులు గణపయ్యకు నైవేద్యంగా సమర్పిస్తూ సాంప్రదాయ పద్ధతిలో ప్రజలు పండుగ వేడుకలను జరుపుకోవాలని కోరుతూ తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆ భగవంతుని కోరుకుంటున్నానని ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు సిపిఐ ఎంఎల్ పార్టీ తరపున ప్రజలకు, అధికారులకు, నాయకులకు సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర నాయకులకు, కార్యకర్తలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని పలివెల వీరబాబు అన్నారు.

## భారతీయ సంస్కృతిలో
# విద్య నేర్పిన గురువుల స్థానం విశిష్టమైనది

- సమాజంలో ప్రతి ఒక్కరి విజయం వెనుక వారిని తీర్చిదిద్దిన మహోన్నతమైన వ్యక్తి టీచర్
- 70 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు
- జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** భారతీయ సంస్కృతిలో గురువు స్థానం ఎంతో విశిష్టమైనది, గౌరవప్రదమైనదని, ప్రతి ఒక్కరి విజయం వెనుక వారిని తీర్చిదిద్దిన మహోన్నతమైన వ్యక్తి గురువు అని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పేర్కొన్నారు. గురువారం స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి శాసనసభ్యులు రామకృష్ణారెడ్డి, అడిషనల్ ఎస్పీ ఏవి సుబ్బారావు, డీఈవో ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో గురువు స్థానం ఎంతో విశిష్టమైనది, గౌరవప్రదమైనదని, ప్రతి విద్యార్థి విజయం వెనుక ఉపాధ్యాయుల ప్రభావం ఎక్కువ ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్ కూతురైనా ఉపాధ్యాయులు చెప్పిందే పిల్లలు వింటారని అన్నారు. వ్యక్తి వ్యక్తిత్వాన్ని రూపొందించేవాడే టీచర్ అన్నారు. పిల్లల భవిష్యత్తును ముందుగా గుర్తించే వారు ఉపాధ్యాయులు మాత్రమే అన్నారు. విద్యార్థులు విద్యాభ్యాస సమయంలో క్రమశిక్షణతో కూడిన ఇచ్చిన అభ్యసిస్తూ లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యతను వెలికి తీసి వారిని ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. చరిత్ర, ఇతిహాసాల్లో కూడా ప్రతి వ్యక్తి విజయం వెనుక వారిని ప్రేరేపించిన గురువుల ప్రధాన పాత్ర ఉంటుందని వారితోపాటు వారి గురువులను కూడా మనం గుర్తు చేసుకోవడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి లో గురువులది ఉన్నత స్థానం అన్నారు.విద్యార్థుల్లో ఉత్తమ భావాలను పెంపొందిస్తున్న గురువులను గౌరవించుకునే సంస్కృతి మన దేశం లోనే ఉందన్నారు. సమాజం లో గురువులది ఉన్నత స్థానం అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అడిషనల్ ఎస్. పి సుబ్బరాజు మాట్లాడుతూ టీచర్.. ఈ మూడు అక్షరాల పేర్లు ఎప్పటికీ మరచిపోలేమని, అప్పట్లో ఉపాధ్యాయుల మెప్పు పొందాలని, వారి మోము లో చిరునవ్వు చూడాలనే తపనతో పోటీ పడి చదివేవాళ్ళమని తన బాల్యాన్ని గుర్తు చేసుకున్నారు. సమగ్ర శిక్షా అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ ఎస్. సుభాషిణి మాట్లాడుతూ.. తాను కూడా ఉపాధ్యాయిని గా పనిచేసి 2007లో గ్రూపు 1అధికారిగా జిల్లాలో పని చేయడం జరిగిందని, ఈ హోదా లో ఉన్నా.. తాను చదువుకున్న ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులే ఇంకా గుర్తుంటారని, అదే ఉపాధ్యాయుని గొప్పదనం అన్నారు. ప్రభుత్వం తొలి ప్రాధాన్యత విద్య కే ఇస్తుందని, ఉపాధ్యాయులు అందరూ విద్యార్థుల్లో అభ్యసన ఫలితాలు మెరుగుపడేలా కృషిచేయాలన్నారు. జిల్లా విద్యా శాఖ అధికారి కె. వాసుదేవరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నుండి భారత దేశ అత్యున్నత రాష్ట్రపతి పదవిని అలంకరించిన భారత రత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శనీయులని అన్నారు. ఎవరు ఎంత ఎదిగినా.. తాను ఆస్థితికి చేరిన గురువునే తలుచుకుంటాడు.. కనుక సమాజంలో గురువు స్థితి అత్యున్నతమైనదని అన్నారు. సమాజంలో వ్యక్తులను ప్రభావితం చేసే వృత్తి ఉపాధ్యాయ వృత్తే అని.. ఈ రోజు అవార్డు అందుకుంటున్న ఉపాధ్యాయులు అందరికీ శుభాకాంక్షలు అన్నారు. గురుపూజోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈ సందర్భంగా 70 మందికి వివిధ కేటగరీ లలోని ఉపాధ్యాయులకు అవార్డు లు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాశాఖ ఎ డిలు వి. వెంకట్రాజు, ఎ.ఛాయా దేవి, డి వై ఈ వో నారాయణ, అర్బన్ రేంజ్ డి ఐ బి దిలీప్ కుమార్, రూరల్ ఎం ఈ వో తులసిదాస్, సమగ్ర శిక్షా ఎ ఎం వో గౌరీ శంకర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వరద ముంపుప్రాంతాలలో మంత్రి సుభాష్

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్:** విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి వాసంశెట్టి సుభాష్ పర్యటించారు. విజయవాడలోని చిట్టి నగర్ లో వున్నా 44,47,64 డివిజన్లో పర్యటించిన మంత్రి పర్యటించారు. ఈసందర్భంగా ఆహారం,నీళ్ల అందుతున్నాయా లేదా అని బాదితులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఏ ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు తెలియజేయడం జరిగింది. బాధితులు ఎవరూ అధైర్య పడవద్దు ప్రభుత్వం మీకు అండగా వుంటుందని, మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కంటి మీద కునుకు లేకుండా మీ కోసం పని చేస్తున్నారు అన్నారు. మంత్రులు,ఎమ్మెల్యేలు అధికారులు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారని, విజయవాడ పూర్వస్థితికి చేరుకునే వరకు మేమంతా మీకు తోడుగా ఉంటాం అని భరోసా ఇచ్చారు.



## వరద ప్రభావితా ప్రాంతాలలో ముమ్మిడివరం
## ఎమ్మెల్యే దాట్ల బుచ్చిరాజు ఆహారం పంపిణీ






**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ ప్రతినిధి:** వరద ప్రభావిత ప్రాంతాలలో 3 వ రోజు 61 వ వార్డు శాంతినగర్ ఏరియాలో వరద బాధితులకు మంచినీరు, పాల ప్యాకెట్లు ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) గురువారం పంపిణీ చేశారు. విజయవాడ పరిసర ప్రాంతాలలో , వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటిస్తూ ఎప్పటికప్పుడు పరిస్థితులు పర్యవేక్షిస్తూ ఉన్నతాధికారులతో మాట్లాడుతూ బాధితులకు అండగా నిలుస్తున్న ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు విజయవాడలోనే ఉంటూ ఎప్పటికప్పుడును పరిస్థితులను సమీక్షిస్తున్నారు. ఎమ్మెల్యే బుచ్చిరాజుతోపాటు గుత్తుల సాయి , తాడి నరసింహారావు , బాధితులకు ధైర్యం చెబుతూ సహాయ సహకారాలు అందిస్తున్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాలను
## పరిశీలించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** వరద ప్రభావిత ప్రాంతమైన అల్లవరం మండలం బోడశకుర్రు పల్లిపాలెం గ్రామాన్ని గురువారం తహశిల్దార్ ఎస్ వివి నరసింహారావు,ఎంపీడీఓ బి కృష్ణమోహన్,సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి పరిశీలించారు. వరద ప్రభావం ఎక్కువయ్యే అవకాశం ఉందని,ప్రజలు ఎవరు వేటకు వెళ్లరాదని అధికారులు సూచించారు. అనంతరం పునరావాస కేంద్రాన్ని పరిశీలించి,గ్రామంలో పారిశుధ్యం పై శ్రద్ధ వహించాలని కార్యదర్శిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ చింతా శ్రీను మేడిది దుర్గ శ్రీనివాస్ పంచాయితీ కార్యదర్శి సింగంపల్లి శ్రీను విఆర్ఓ ఉల్లిస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్యలో డా.నాగేశ్వరరావు,
## డా.రమాదేవిలకి ఘన సత్కారం..



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలు ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా డాక్టర్ జి.వి.ఎస్ నాగేశ్వరరావు, డాక్టర్ బిహెచ్.వి.రమాదేవిలకు ఆదిత్య డైరెక్టర్ మరియు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు అయిన ఎస్పీ గంగిరెడ్డి, ప్రిన్సిపాల్స్ సిహెచ్.ఫణికుమార్,ఎస్. కె.ఎన్. రెహమాన్ యానిమేషన్ చంద్రశేఖర్,మేనేజ్మెంట్ డి. రామకృష్ణ , ఆనంద్ ల చేతుల మీదుగా ఇరువురకూ సత్కారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉభయ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపక సిబ్బంది హాజరయ్యారు. ఎన్.ఎస్.ఎస్. కల్చరల్ ,తదితర అన్ని విషయాలలో అత్యంత శ్రద్ధ తీసుకుని ,విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తూ ఎన్నో సంవత్సరాల నుండి ఆదిత్యకే అంకితమైన వీరు ఇరువురిని సత్కరించినందుకు తాము ఎంతో ఆనందంగా ఉన్నామని ఎస్పీ గంగిరెడ్డి తెలిపారు. నాగేశ్వరావు ఇందిరాగాంధీ అవార్డును పొందారని, వారికి వచ్చిన గవర్నర్ ప్రధానమంత్రి అవార్డులు కళాశాలకే తలమానికమని, అదేవిధంగా రమాదేవి కూడా దేశ విదేశాలలో పేరు తెచ్చుకుని సాహిత్య రంగంలోనూ ఇటు ఎన్.ఎస్.ఎస్ లోను జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. వీరు ఇరువురిని సత్కరించినందుకు అధ్యాపక సిబ్బంది వారికి తమ శుభాభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ తో పాటు స్టాట్ లెక్చరర్ సత్యనారాయణ, డాక్టర్ బి హెచ్.వి.రమాదేవి వివిధ రంగాలలో తమకు వెన్నుదన్నుగా నిలిచి తమ కృషికి తోడ్పాటునందించి విద్యార్థులను తీర్చి దిద్దడంలో తమకోసం సహాయ సహకారాలు అందిస్తున్న ప్రిన్సిపాల్స్‌కు సభలో తమ ధన్యవాదాలు తెలియజేశారు. తను,అన్నా కలిసి పనిచేయడం తనకు ఎప్పుడూ సంతోషదాయకమని, తన ఆదిత్యలో తన ప్రస్థానం గురించి మాట్లాడు తూ ఆదిత్య అధినేత డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి, తనకు ఎం.ఫిల్ నుండి డాక్టరేట్ వరకు ఎంత తోడ్పడ్డారో వివరించారు. అన్న నాగేశ్వరరావు లేకపోతే తాను ఇంత ఉత్సాహంగా పనిచేయలేకపోయే దాన్నేమోనని ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు. తన విజయాలకు ,తన తల్లిదండ్రుల తోపాటు, ప్రిన్సిపాల్స్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది కారణమని తెలియజేశారు. డాక్టర్ జి.వి.ఎస్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆదిత్య తనకు కొత్త జీవితాన్నిచ్చిందని ఎన్నో విషయాల్లో ,డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి గాడ్ ఫాదర్ అని ,ప్రిన్సిపాల్స్ తనకు సహాయ సహకారాలు అందించారని చెప్పారు.

# రాజాసాబ్ లుక్ ఫిదా !



రెబల్ స్టార్ ప్రభాస్ మరోసారి తన అభిమానులను అలరించేందుకు 'ద రాజాసాబ్' చిత్రంతో సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. హడావుడి లేకుండా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమాపై ఫ్యాన్ లో ఇప్పటికే ఊర పాజిటివ్ వైబ్ క్రియేట్ అయ్యింది. ఇక ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ గ్లింప్స్ పై ఇటీవల ఒక పోస్టర్ విడుదల చేశారు. దానికి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ప్రభాస్‌ను ఎప్పుడు చూస్తామా అని ఎదురుచూస్తున్న ప్రేక్షకులలో ఆసక్తిని పెంచారు. ఇక అనుకున్న టైమ్ కి ఆ గ్లింప్స్ ను కొద్దిసేపటి క్రితం విడుదల చేశారు. ఇక ప్రభాస్ తన వింటేజ్ ఎనర్జీతో మెరిసిపోతున్నారు. ప్రభాస్ స్టైలిష్ లుక్ తో డార్లింగ్ ఫ్యాన్స్ ని, సినీ ప్రియులను అలరిస్తున్నాడు. 'ద రాజా సాబ్' సినిమాను 2025 ఏప్రిల్ 10న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ గా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ చిత్రంలో ప్రభాస్ రొమాంటిక్ హారర్ కామెడీతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఇక విడుదల చేసిన గ్లింప్స్ లో ప్రభాస్ కారుకు ఉన్న మిర్రర్ లో స్టైలిష్ నవ్వుతో కనిపించడం విశేషం. ఇక ఆ నవ్వుకు పూల వర్షం కురిపించడం మరో హైలెట్. ఎలాంటి డౌట్స్ లేకుండా సినిమా హారర్ రొమాంటిక్ కామెడీ అని ముందుగానే ఒక క్లారిటీ ఇచ్చేశారు. ప్రస్తుతం 40% చిత్రీకరణ పూర్తవ్వగా, ఆగస్టు 2 నుండి మరో భారీ షెడ్యూల్ ప్రారంభించనున్నారు. ఈ చిత్రానికి ఎస్.ఎస్.తమన్ సంగీతం అందించగా, రామ్ లక్ష్మణ్ మాస్టర్స్ మరియు కింగ్ సోలమన్ ఫైట్ కొరియోగ్రాఫీల బాధ్యతలు చేపట్టారు. బాహుబలి ఫేమ్ కమలకన్నన్ ఆర్సీ వీఎఫ్ఎక్స్ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు, అందువలన ప్రేక్షకులకు విజువల్ కు ఫిదా అవుతారని చెప్పవచ్చు. దర్శకుడు మారుతి తన విభిన్న కథలతో సూపర్ హిట్ చిత్రాలను అందించడంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. 'ప్రతి రోజు పండగే', 'ప్రేమ కథా చిత్రం', 'మహానుభావుడు' వంటి సూపర్ హిట్ చిత్రాలతో మారుతి తన టాలెంట్ ఏంటో నిరూపించుకున్నారు. ఇప్పుడు ప్రభాస్‌తో కలిసి మారుతి 'ద రాజా సాబ్' సినిమాను తెరకెక్కించడం పట్ల అంచనాలు హై రేంజ్ లోనే ఉన్నాయి. ఇక ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత టి.జి.విశ్వప్రసాద్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై నిర్మిస్తున్నారు. వరుసగా సూపర్ హిట్ కమర్షియల్ చిత్రాలను నిర్మించిన విశ్వప్రసాద్, 'ద రాజా సాబ్' చిత్రాన్ని కూడా భారీ ప్రొడక్షన్ వాల్యూస్ తో నిర్మిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ప్రొడక్షన్ హౌస్ గురించి చెప్పాలంటే, ఇది టి.జి.విశ్వప్రసాద్ స్థాపించిన ప్రతిష్టాత్మక ప్రొడక్షన్ హౌస్. ఈ ప్రొడక్షన్ హౌస్ పలు హిట్ చిత్రాలను నిర్మించడంలో అనుభవం ఉంది. ఇప్పుడు 'ద రాజా సాబ్' చిత్రం కూడా అదే స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. ప్రభాస్ ప్రధాన పాత్రలో రాబోయే 'ద రాజా సాబ్' చిత్రం తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో విడుదల కానుంది. ప్రభాస్ అభిమానులు మరియు సినీ ప్రేక్షకులు ఈ చిత్రాన్ని ఎదురు చూస్తున్నారు. మరి ఈ చిత్రం ఎలాంటి విజయాన్ని సొంతం చేసుకుంటుందో చూడాలి.

సినీ వాయిస్ CINEMA

## పూనమ్ క్రేజీ పిక్స్



అందం, అభినయం సమపాళ్లలో ఉన్నా.. సరైన ఆఫర్లు అందుకోలేక సైలెంట్ అయిన వారిలో ఫేమస్ హీరోయిన్ పూనమ్ బజ్వా ఒకరన్న విషయం తెలిసిందే. టాలీవుడ్ లో కొన్నేళ్ల పాటు సందడి చేసిన ముద్దుగుమ్మ.. తెలుగు సినిమాల్లో కనిపించి రెండేళ్లు అవుతుంది. ఇప్పుడు అవకాశాలు కూడా ఆమెకు రావడం లేదు. చివరగా సీనియర్ ఎన్టీఆర్ కథానాయకుడు మూవీలో కనిపించింది. ఇప్పుడు తెలుగులో మళ్లీ రీఎంట్రీ ఇచ్చి ఆఫర్లు అందుకోవాలని చూస్తోంది అమ్మడు. మోడల్ గా ఫుల్ పాపులర్ అయిన పూనమ్.. మొదటి సినిమా అనే మూవీతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత ప్రేమంటే ఇంతే, బాస్, వేడుక, పరుగు సినిమాల్లో నటించింది. కానీ సరైన హిట్లు అందుకోలేకపోయింది. ఆ తర్వాత కోలీవుడ్, మాలీవుడ్, శాండిల్ వుడ్ లో పలు చిత్రాలు చేసి అలరించింది. 2022లో పరోన్నథం నూట్టండు, మే హూమ్ మూసా, గురుమూర్తి సినిమాలు చేసిన పూనమ్.. ఇప్పటి వరకు మరో మూవీలో నటించలేదు. చిన్న గ్యాప్ తీసుకున్న బ్యూటీ.. ఇప్పుడు మళ్లీ వరుస సినిమాలతో బిజీ అయ్యేందుకు సిద్ధమవుతోంది. ఆ మధ్య తన బాయ్ ఫ్రెండ్ ను పరిచయం చేసింది. పెళ్లి కూడా చేసుకుంటానని చెప్పింది. కానీ ఇప్పటి వరకు పెళ్లి కహానీ అనౌన్స్ చేయలేదు. కెరీర్ సంగతి ఎలా ఉన్నా.. సోషల్ మీడియాలో పూనమ్ బజ్వా సందడే వేరు. ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటూ ఫాలోవర్స్ ను పెంచుకుంటూ ఉంటోంది. తన పర్సనల్ అప్డేట్స్ తోపాటు వెకేషన్ కు వెళ్లి పిక్స్ ను షేర్ చేస్తుంటోంది. ఇన్ స్టాగ్రామ్ లో చిట్ చాట్ సెషన్స్ నిర్వహిస్తుంటోంది. ఆ సమయంలో నెటిజన్లు అడిగిన పలు క్వశ్చన్స్ కు ఆన్సర్లు ఇస్తూ టచ్ లో ఉంటోంది.

## హెబ్బా గ్లామర్ డోస్



హెబ్బా పటేల్.. ఈ బ్యూటీకి యూత్ లో సెపరేట్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న విషయం తెలిసిందే. స్టార్ హీరోయిన్ ట్యాగ్ ను దక్కించుకోనప్పటికీ క్రేజ్ మాత్రం సొంతం చేసుకుంది. కుమారి 21 ఎఫ్ మూవీతో కుర్రాళ్ల క్రష్ లిస్ట్ లోకి చేరిపోయింది. అయితే సుమారు పదేళ్ల క్రితం అధ్యక్ష మూవీతో సినీ ఇండస్ట్రీలోకి వచ్చిన హెబ్బా.. అలా ఎలా మూవీతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. కుమారి 21 ఎఫ్ సినిమాలో తన అందం, అభినయంతో ఓ రేంజ్ లో ఆడియన్స్ ను అలరించింది. ఆ సినిమా తర్వాత వరుస ఆఫర్లు అందుకుంది. ఈడో రకం ఆడో రకం, ఎక్కడికి పోతావు చిన్నవాడ, నాన్న నేను నా బాయ్ ఫ్రెండ్స్, అందగాడు, మిస్టర్, 24 కిస్సెస్ తో పాటు అనేక సినిమాల్లో నటించింది. కానీ అనుకున్నంత స్థాయిలో హిట్లు సాధించలేకపోయింది. ఇక ఓదెల రైల్వే స్టేషన్ మూవీలో అదిరిపోయే రోల్ చేసి మంచి హిట్ అందుకుంది. ఇటీవల గీత, శాసనసభ, హనీమూన్ ఎక్స్ ప్రెస్ చిత్రాల్లో నటించింది. ఇప్పుడు వరుస సినిమాల్లో నటిస్తూ బిజీ బిజీగా గడుపుతోంది. అయితే కెరీర్ పరంగా ఎంత బిజీగా ఉన్నా.. సోషల్ మీడియాలో యమా యాక్టివ్ గా ఉంటోంది హెబ్బా పటేల్. ఎప్పటికప్పుడు తన పర్సనల్ తో పాటు సినిమా అప్డేట్స్ ను షేర్ చేసుకుంటూ ఉంటోంది. అదిరిపోయే ఔట్ ఫిట్స్ లో అందాలు ఆరబోస్తూ అలరిస్తుంటోంది.

## పొట్టి ఫ్రాకులో మేజర్ బ్యూటీ



మేజర్ లాంటి పాన్ ఇండియా చిత్రంలో ట్యాలెంటెడ్ అడివి శేష్ సరసన నటించింది సయీ ముఖర్జీ. దబాంగ్ 3లో సల్మాన్ సరసన నటించాక తెలుగులో ఘనమైన ఎంట్రీ ఇచ్చింది. ప్రస్తుతం తెలుగు–హిందీలో అవకాశాల కోసం ప్రయత్నిస్తోంది. మరోవైపు తమిళంలోను ఈ భామకు అవకాశాలొ స్తున్నాయి. సయీ మరోవైపు సోషల్ మీడియా యాక్టివిస్టుగాను అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ భామ నిరంతర విహారయాత్రలకు సంబంధించిన ఫోటోలు వీడియోలను షేర్ చేస్తోంది. అవి ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతున్నాయి. తాజాగా తన కజిన్స్ తో కలిసి విదేశీ విహారంలో ఉన్న సయీ ముఖర్జీ వరుస ఫోటోలను షేర్ చేస్తోంది. యుద్ధం చూసిన అందమైన నగరం అంటూ ఆసక్తికర క్యాప్షన్ తో ఫోటోలను షేర్ చేయగా, అందులో సయీ ముఖర్జీ లుక్ యువతరం దృష్టిని ఆకర్షించింది. పొట్టి ఫ్రాకు స్లీవ్ లెస్ బ్లౌజ్ లో సయీ స్పెషల్ గా కనిపించింది. అలాగే తన కళ్లకు షేడ్స్ ధరించి అల్ట్రా స్టైలిష్ లుక్ తో ఆకర్షించింది. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. తదుపరి అజయ్ దేవగన్, టబు లాంటి జాతీయ ఉత్తమ తారలతో కలిసి సయీ మంజ్రేకర్ పని చేస్తోంది. ఔరాన్ మే కహన్ దమ్ థా అనేది మూవీ టైటిల్. నీరజ్ పాండే దర్శకత్వం వహిస్తున్న రొమాంటిక్ థ్రిల్లర్ లో దేవగన్, టబులకు జంటగా పదో సినిమా. ఔరాన్ మే కహన్ దమ్ థా 5 జూలై 2024న విడుదల కావాల్సి ఉంది.

### ఘనంగా వీరవల్లిలా కాలేజీలో

## టీచర్స్ డే వేడుకలు


### ముఖ్య అతిథిగా కన్స్యూమర్ కోర్ట్ జడ్జి హాజరు




**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** రాజమండ్రి వీరవల్లి లా కాలేజీల అనేక సంవత్సరాలుగా ఎందరో న్యాయవాదులను తయారు చేస్తూ వుంది. డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణ జయంతి, టీచర్స్ డే సందర్భంగా ఫైనల్ ఇయర్ విద్యార్థుల ఆద్వర్యంలో టీచర్స్ డే ను ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కన్స్యూమర్ కోర్ట్ జడ్జి విచ్చేసి విద్యార్థుల నుద్దేశించి ఉపన్యసించారు. ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ సత్యనారాయణ మాట్లాడుతూ గురుపూజోత్సవం అవశ్యకతను అలాగే టీచర్స్ డే నిర్వహిస్తున్న విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల తరఫున అనిల్ మరియు రాజశేఖర్, కావూరి సురేష్ కుమార్ ప్రొఫెసర్ల నుద్దేశించి ప్రసంగించారు.అనంతరం ముఖ్య అతిథులను, ప్రిన్సిపాల్, టీచర్స్ పూల దండలతో సత్కరించి జ్ఞాపికను ప్రధానం చేశారు. 5/5, 3/3 విద్యార్థుల తరఫున అనిల్, కావూరి సురేష్ కుమార్, ఆదిత్య, రాజశేఖర్ ఈ కార్యక్రమంలో కాలేజీ సిబ్బంది, తదితరులు లా కాలేజి విద్యార్థులు పాల్గొన్నారు.

## రెండవ శనివారం జాతీయ లోక్ అదాలత్

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి చైర్మన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ




**కొత్తపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం కాకినాడ అమలాపురం రంపచోడవరం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో 14.9.2024 రెండవ శనివారం జాతీయ లోక్ అదాలత్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత జాతీయ న్యాయసేవాధికార సంస్థ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో అన్ని కోర్టుల యందు ది. 14.09.2024 న (శనివారం) జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుననీ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ శ్రీమతి గంధం సునీత గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు.జాతీయ లోక్ అదాలత్ నిర్వహించే కోర్టులు 1.రాజమహేంద్రవరం 2. అమలాపురం 3. కాకినాడ 4. పెద్దాపురం 5. పిఠాపురం 6. రామచంద్రపురం 7. రాజోలు 8. ఆలమూరు 9. తుని 10. ముమ్మిడివరం 11. కొత్తపేట 12. ప్రత్తిపాడు 13. అనపర్తి 14. రంపచోడవరం 15. అడ్డతీగల ఈ జాతీయ లోక్ అదాలత్ నందు, కోర్టులలో పెండింగ్ లో ఉన్న సివిల్ తగాదాలు, యాక్సిడెంట్ కేసులు, బ్యాంకు కేసులు రాజీపడ్డదగ్గ క్రిమినల్ కేసులు మరియు ప్రీ–లిటిగేషన్ కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరింపబడునని పేర్కొన్నారు.కావున కక్షిదారులందరు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకుని జిల్లా వ్యాప్తంగా జరుగు జాతీయ లోక్ అదాలత్ నకు ది. 14.09.2024 న (శనివారం) ఉదయం 10 గంటల నుండి తమ యొక్క కేసులను ఆయా కోర్టుల నందు పరిష్కరించు కొనవలసినదిగా తెలియ జేయడమైనది అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు చైర్మన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, తూర్పు గోదావరి జిల్లా వారు తెలియజేశారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### రావికంపాడు వైద్యాధికారిణి అర్చన



**శంఖవరం, విశ్వంవాయిస్ న్యూస్**

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని రావికంపాడు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి కె.అర్చన సూచించారు. కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం రావికంపాడు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోకి వచ్చే ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడి కొండవారి పేటలో వైద్యాధికారిణి అర్చన, ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటిని గురువారం సందర్శించి ఫీవర్ సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి అర్చన కాలనీ ప్రజలతో మాట్లాడారు. వర్షాకాలం ప్రభావంతో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అందరూ జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా కాచి చల్లార్చిన నీటినే ప్రతి ఒక్కరూ త్రాగాలని, ఇంటి పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిలవకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, మురుగు నీరు కాదువల్లోకి వెళ్లే విధంగా చూసుకోవాలని తెలిపారు. ఆరోగ్య పరంగా ఎవరికి ఏ సమస్య వచ్చినా ముందుగా ఆరోగ్య సిబ్బంది దృష్టికి తీసుకు వచ్చినట్లయితే సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. ఆరోగ్య సిబ్బంది అందరూ కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతిరోజు ఫీవర్ సర్వే నిర్వహించాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి వాటర్ ట్యాంక్ సుభ్రపరిచి క్లోరినేషన్ చేయించాలని, వారానికి ఒక సారి నీటి నాణ్యత పరీక్షలను చేయించాలని సూచించారు. ఈ సర్వే కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ హరిబాబు, ఏఎన్ఎం. పప్పులు నాగమణి, ఆశ ఉన్నారు.

## జీతెలుగు వినాయక చవితి మెగా సంబరం అర్అర్అర్ గణేశా

### ఈ ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు వీక్షించండి!




**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఫిక్షన్, నాన్–ఫిక్షన్ షోలతో నిరంతం తెలుగు ప్రేక్షకులకు వినోదం పంచే ఛానల్ జీ తెలుగు పండుగల వేళ రెట్టింపు వినోదంతో అలరించే జీ తెలుగు ఈ వినాయక చవితికి మరో సరికొత్త కార్యక్రమాన్ని అందించేందుకు సిద్ధమైంది. అలనాటి తారలు రాధ, రాధిక ముఖ్య అతిథులుగా సందడి చేసిన జీ తెలుగు మెగా సంబరం అర్ అర్ అర్ గణేశా.. మీ అభిమాన నటీనటులు, ముఖ్య అతిథుల సమక్షంలో అంగరంగవైభవంగా జరిగిన వినాయక చవితి వేడుక అర్ అర్ అర్ గణేశా.. ఈ ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు, మీ జీ తెలుగులో, తప్పక చూడండి!జీ తెలుగు నటీనటులు అందరూ కలిసి ఈ వినాయక చవితిని ప్రత్యేకంగా జరుపుకోనున్నారు. ఈ కార్యక్రమానికి టాలీవుడ్ సీనియర్ హీరోయిన్స్ రాధ, రాధిక ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. రాధ, రాధిక గ్రాండ్ ఎంట్రీతో ప్రారంభమయ్యే ఈ వేడుక ఆద్యంతం మనసును హత్తుకునే ప్రదర్శనలు, కడుపుబ్బా నవ్వించే కామెడీ పంచులతో సరదాగా సాగింది. డైలాగ్ వార్తో మొదలైన రాధ, రాధికల జట్ల మధ్య పోటీ అంత్యాక్షరీతో మరింత సబంరంగా కొనసాగింది. ఆటపాటలతో పాటు, ఆకట్టుకునే స్కిట్‌తో డ్రామా జూనియర్స్ పిల్లల ప్రదర్శన ప్రేక్షకులను అలరిస్తుంది. అంతేకాదు, జీ తెలుగు పాపులర్ రియాలిటీ షో 'బ్రతుకు జట్కా బండి'ని ఈ వేదికపై మరోసారి ప్రేక్షకులకు అందించారు. ఈ కార్యక్రమంలో రాధ, రాధిక ఒక జంట మధ్య సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నిస్తారు. ప్రస్తుతం దేశంలో జరుగుతున్న అంశాలను ప్రతిబింబిస్తూ, జీ తెలుగు నారి శక్తిగా దీప్తి మన్నె మహిళలకు ఆత్మరక్షణ పాఠాలు నేర్పిస్తుంది.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

- భక్తి వాయిస్
- బిజినెస్ వాయిస్
- సినీ వాయిస్ CINEMA
- క్రైం వాయిస్
- హెల్త్ వాయిస్
- కిసాన్ వాయిస్
- విద్యా వాయిస్
- సక్సెస్ వాయిస్
- వనిత వాయిస్
- కిడ్స్ వాయిస్
- తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com